ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పల్నాడు జిల్లా వార్తలు

5

మంగళవారం 30 ఏప్రిల్ 2024



● హడావుడిగా ప్రారంభోత్సవానికి ఓ బ్లాక్‌కు రంగులు వేసిన బ్రాహ్మణ పల్లిలోని మెడికల్ కళాశాల భవనం (పాత చిత్రం)



- ప్రజలకు తాగు, సాగునీరు అందించడమే నా ధ్యేయం..
- యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం..
- ఆంధ్రజ్యోతితో కూటమి వినుకొండ అసెంబ్లీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు

ప్రజల ఆదరణ.. అపూర్వం

వినుకొండ, ఏప్రిల్ 29: వినుకొండ, పల్నాడు ప్రాంత ప్రజలకు తాగు, సాగునీరు అందించడమే ధ్యేయమని కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు తెలిపారు. 20 ఏళ్లుగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు వినుకొండ ప్రజలకు సేవలు అందించిన ఆంజనేయులు రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆపద వచ్చిన వారికి నేనున్నాను అనే భావన కల్పించిన మృదుస్వభావి. చివరిగా వినుకొండ పట్టణ ప్రజలకు ప్రతిరోజు మంచినీటి సౌకర్యం, పల్నాడు ప్రాంత ప్రజలకు తాగు, సాగునీరు అందించడమే ధ్యేయంగా, చదువుకున్న యువతీయువకులకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. చిన్న ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి అనతికాలంలో ఎదిగి జన్మభూమి రుణం తీర్చుకోవడానికి రాజకీయరంగ ప్రవేశం చేసిన జీవీ ఆంజనేయులుతో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూ.

● ప్రజా స్పందన ఎలా ఉంది..?

బ్రహ్మాండంగా ఉంది. ఎక్కడకు వెళ్లినా విశేష స్పందన వస్తోంది. బీసీ, ఎస్సీ కాలనీల్లో విశేష స్పందన లభిస్తోంది. ప్రజలకు జగన్మోహన్‌రెడ్డి మీద ఉన్న భ్రమలు తొలిగిపోయాయి. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి, క్రిస్మస్ కానుక, రంజాన్‌తోఫా వంటి పథకాలు అందడం లేదని ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. అమరావతి రాజధాని కావాలన్నా, పోలవరం నిర్మాణం చేపట్టాలన్నా, యువతకు ఉద్యోగాలు కావాలన్నా మరలా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. మెరుగైన అభి వృద్ధితోపాటు సంక్షేమ పథకాలు రావాలంటే చంద్రబాబు, పవన్‌కల్యాణ్, మోదీ కాంబినేషన్‌తో మాత్ర మే సాధ్యమని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు.

● ప్రతిస్పందన ఎలా ఉంది..?

ప్రచారానికి వెళ్ళినప్పుడు యువకులు, మహిళలు, రైతులు ఎస్సీ ఎస్టీలతోపాటు మైనార్టీల నుంచి విశేష స్పందన లభిస్తోంది. జగన్మోహన్‌రెడ్డి ఆంక్షలతో పూర్తిస్థాయిలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందలేదు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణ మరిచిపోలేనిది.

● ప్రజలు ప్రస్తావిస్తున్న సమస్యలు?

నియోజకవర్గం, పట్టణంలో తాగు, సాగునీటి సమస్యపై ప్రజలు ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు. మైనార్టీ కాలేజి, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కోరుతున్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే వినుకొండలో తాగునీటి సమస్య పరిష్కరిస్తాం. గోదావరి పెన్నా నదుల అనుసందానంతో తాగు, సాగునీరు సమస్య పరిష్కరిస్తాం. కూటమి ప్రభుత్వం రాగానే పల్నాడు ప్రాంత ప్రజలకు రెండు పంటలు పండించేందుకు గోదావరి నీటిని తీసుకువస్తాం. వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తిచేసి బొల్లాపల్లి మండలంతోపాటు మాచర్ల, దుర్గి మండలాలకు తాగునీరు, సాగునీరు అందిస్తాం.

● స్థానిక ఎమ్మెల్యేపై ఆరోపణలు?

- ప్రజలంటే ఎమ్మెల్యేకు చులకన. వారిని అనరాని మాటలు అనడంతో ప్రజలు ఆయనపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. ఎమ్మెల్యేను కలవాలంటేనే భయపడుతున్నారు. రాజధానిగా అమరావతిని తీసి వైజాగ్‌ను పెట్టడం అనేది బాగాలేదని ప్రజలు అంటున్నారు.

● రోడ్లు, మౌలిక వసతులు ఎలా?

- గ్రామాల్లో గతంలో సీసీ రోడ్లు వేశాం, వైసీపీ ప్రభుత్వంలో కనీసం డ్రెయినేజి కూడా నిర్మించలేదు. నియోజకవర్గంలోని అంతర్గత రోడ్లపై గడిచిన ఐదేళ్లలో తట్ట మట్టిపోసిన దాఖలాలు లేవు. అంతర్గత రోడ్లకు మరమ్మత్తులు చేయించి, నూతనంగా రోడ్లను ఏర్పాటు చేస్తాం. టీడీపీ హయాంలో నిర్మించిన సీసీ రోడ్లకు డ్రెయినేజి వ్యవస్థ ఏర్పాటుచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

వైసీపీ అరాచకంపై ఆవేదన

వైసీపీ ప్రభుత్వం అరాచకాలు, బీసీలు, ఎస్సీ, మైనార్టీలపై దాడులు విపరీతంగా పెరిగాయి, శావల్యాపురం మండలం కారుమంచి, ఈపూరు మండలం ఇనిమెళ్ల, వినుకొండ మండలం నడిగడ్డ, బొల్లాపల్లి మండలం గండిగనుముల్లో వైసీపీ మూకలు దాడిచేసిన సంఘటనలు వారి అరాచకాలకు నిదర్శనం. బాధితులు వైసీపీ దాడులపై మా దృష్టికి తీసుకువచ్చినప్పుడు ఆవేదనకు గురిచేశాయి.

● అభిమానాన్ని మరువను

-ఏ గ్రామానికి వెళ్ళినా ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు. ముఖ్యంగా మహిళలు హారతులతో స్వాగతం పలుకుతున్నారు. యువతీ, యువకులు దారిపొడవున పూలజల్లుతో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. వృద్ధులు సైతం మా ప్రచారానికి అండగా నిలుస్తున్నారు. ప్రజల అభిమానాన్ని ఎప్పటికి మరిచిపోలేం.

● మ్యానిఫెస్టోపై ప్రజల స్పందన ఎలా ఉంది?

టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలు స్వాగతిస్తున్నారు. ఎంతమంది చదువుకోవాలని ఉంటే, అంతమంది చదువుకునేందుకు తల్లికి వందనం కింద ఇస్తున్న పథకాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, రైతుకు సంవత్సరానికి 20 వేలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంపై జనాల్లో స్పందన వస్తోంది.

- మూడేళ్లుగా పూర్తి కాని పనులు
- బాపట్లలో పిల్లర్ల దశ దాటని నిర్మాణాలు
- పిడుగురాళ్లలో హడావుడిగా ప్రారంభోత్సవం
- 2025-26 తరగతులు ప్రారంభం గగనమే

కాలేజీ పనులు

మాటల్లోనే వైద్య కళాశాలలు

ప్రతి జిల్లాలోనూ ప్రభుత్వ వైద్య కళాశాల. ఇంత వరకూ ఏ ప్రభుత్వం చేయని సాహసం. రూ.500 కోట్లతో వైద్య కళాశాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. మూడేళ్లలో పనులు పూర్తి చేస్తాం. తరగతులను ప్రారంభిస్తాం. కార్పొరేట్ వైద్య సేవలను అందుబాటు లోకి తెస్తాం.. అని సీఎం జగన్ ఆర్భాటంగా ప్రకటించారు. అయితే ఇప్పటికీ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బాపట్ల, పిడుగురాళ్లలో వైద్య కళాశాల భవన నిర్మాణాలు ఒక కొలిక్కి రాలేదు. ముఖ్య మంత్రి ప్రకటించిన వైద్య కళాశాలలు మాటలకే పరిమితమయ్యాయి. ప్రభుత్వం చెప్పే మాటలు కార్యరూపం దాల్చడం అసాధ్యంగానే కనబడు తోంది. మరోవైపు జాతీయ వైద్య కమిషన్ నిబంధనలు మెడికల్ కళా శాలకు గొడ్డలి పెట్టుగా మారనున్నాయి. కనీస స్థాయిలో కూడా కసరత్తు లేని ప్రభుత్వ విధానాలు మెడికల్ కళాశాలకు భవిష్యత్తులో శాపాలుగా పరిణమించనున్నాయన్న విమర్శలున్నాయి. అయినా ఎన్నికల సభల్లో, ప్రచారాల్లో సీఎం జగన్‌తో పాటు వైసీపీ నేతలు కూడా వైద్య కళాశాలలపై ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారు.

పిడుగురాళ్ల/, బాపట్ల, ఏప్రిల్ 29 (ఆంధ్ర జ్యోతి): బాపట్ల, పిడుగురాళ్లలో వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, టీచింగ్ హాస్పిటల్‌కు సీఎం జగన్మోహన్‌రెడ్డి వర్చువల్‌గా ముఖ్యమంత్రి జగన్ 2021 మే 31న ఆర్భాటంగా శంకుస్థాపన చేశారు. 2023 డిసెంబరు నాటికి నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని నాడు జగన్ ప్రకటించారు. అయితే 2024 ఏప్రిల్ వచ్చినా వైద్య కళాశాల నిర్మాణాలు ఒక కొలిక్కిరాలేదు. బాపట్లలో అయితే మూడేళ్లు గడిచినా భవన నిర్మాణాలు పిల్లర్ల దశ దాటలేదు. శంకుస్థాపన అనంతరం రెండేళ్ల పాటు పనుల ఊసే పట్టించుకోలేదు. ఎన్నికల వస్తున్నాయని ఏడాది క్రితం నామమాత్రంగా పనులు ప్రారంభించారు. పిల్లర్ల దశలోనే బాపట్ల వైద్య కళాశాల నిర్మాణం ఉంది. పిడుగురాళ్లలో మెడికల్ కాలేజీ పనులు మూడు నెలలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. ఎన్నికల సమీపిస్తున్నాయని ఇటీవల ప్రజలను మభ్య పెట్టేందుకు హడావుడిగా ఓ బ్లాక్‌కు రంగులు వేసి హడావుడిగా ప్రారంభోత్సవం చేశారు. బిల్లుల చెల్లింపులో జాప్యం జరగడం కూడా కళాశాల పనులు సక్రమంగా జరగడంలేదని సమాచారం. అయినా అరకొర పనులతోనే తాము వైద్య కళాశాలలను అందుబాటులోకి తెచ్చినట్లు అదే తమ ఘనతగా చెప్పుకోవడం సీఎం జగన్‌కే చెల్లిందని ప్రతిపక్షాలతో పాటు బాపట్ల, పల్నాడు జిల్లా వాసులు విమర్శిస్తున్నారు. నిర్మాణ పనులు నత్తను తలపించే విధంగా సాగుతుంటే 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభిస్తామని ప్రచారం చేసుకోవడం అంటే ప్రజలను వంచించడమేనని ప్రతిపక్ష నేతలు అంటున్నారు.

బాపట్ల.. బాలారిష్టాలు

బాపట్ల శివారు జమ్ములపాలెం రోడ్డులోని 50 ఎకరాల స్థలంలో వైద్య కళాశాలకు శంకుస్థాపన జరిగింది. వైద్య కళాశాల కోసం ఓ దాత 50 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారని అప్పట్లో చెప్పారు. అందులోనే కళాశాలకు శంకుస్థాపన జరిగింది. అయితే ఆ భూమి విషయంలో అనేక ఆరోపణలు వచ్చాయి. అదంతా అసైన్డ్ భూమి అని దానిని విరాళంగా ఇవ్వడం ఏమిటనే ప్రశ్న కూడా ఉత్పన్నమైంది. అయినా దానిపై అధికారులు నోరుమెదపలేదు. ఆ తర్వాత నిధుల విషయంలో తాత్సారం జరిగింది. దీంతో మెడికల్ కళాశాల పనులు ప్రారంభం కాలేదు. సీఎం శంకుస్థాపన చేసిన తర్వాత రెండేళ్ల పాటు పనుల ఊసే మరిచారు. ఏడాది క్రిత మే పనులను మొదలుపెట్టారు. ఇలా ఎన్నో బాలారిష్టాలు మెడికల్ కళాశాల పనులను వెంటాడుతున్నప్పటికీ ప్రభుత్వం మోసపు మాటలతో కాలం వెళ్లబుచ్చుతూ అరచేతిలో వైకుంఠం చూపిస్తోందని ప్రజలు విమర్శి స్తున్నారు.

జిల్లా కేంద్రమైనా వైద్యం అంతంతే..

బాపట్ల జిల్లా కేంద్రంగా మారింది. అయినా ఆ స్థాయిలో వైద్య సేవలు అభివృద్ధి చెందలేదు. బాపట్ల ఏరియా ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రానికి తగ్గట్లు వైద్య సేవలను మెరుగుపరిచే విషయంలో ప్రభుత్వం విఫలమైంది. అత్యవసరమైతే అటు ఒంగోలో, ఇటు గుంటూరు వెళ్లాల్సిన దుస్థితిని ప్రజానీకం ఎదుర్కొంటోంది. చాలా సందర్భాల్లో బాపట్ల ఏరియా ఆస్పత్రికి వెళ్లిన కేసుల విషయంలో సరైన సౌకర్యాలు లేవనో, నిపుణులైన డాక్టర్లు లేరనో గుంటూరు ఆస్పత్రికి రిఫర్ చేసిన సందర్భాలు కోకొల్లలు. ఈలోగా వారు ప్రాణాలు విడిచిన సందర్భాలు అనేకం.

నిధులు కేంద్రానివి.. ఆర్భాటం వైసీపీది

లోక్‌సభ నియోజకవర్గాల ప్రకారం జిల్లాల విభజన జరిగింది. నూతన జిల్లాల ప్రాతిపదికగా ప్రతీ జిల్లాకో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి జగన్ ప్రకటించి ఆ ప్రకారం శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ రంగంలో ఇన్ని మెడికల్ కళాశాల నిర్మాణం అద్భుతమని ఆయనకి ఆయనే ప్రకటించుకుంటున్నారు. అయితే వైద్య కళాశాలకు కేంద్రం సగం నిధులు ఇస్తున్న సంగతిని మాత్రం వైసీపీ పాలకులు చెప్పడం లేదు. రూ.500 కోట్లతో ఏర్పాటు చేస్తున్న వైద్య కళాశాల, అనుబంధ ఆస్పత్రిలకు రూ.250 కోట్లను కేంద్రం మంజూరు చేస్తుంది. అయితే ఆ నిధులను సక్రమంగా వినియోగించకపోవడం వల్లే బాపట్ల, పిడుగురాళ్ల కళాశాలల పనులు ఒక కొలిక్కి రాలేదని సమాచారం. బిల్లులు మంజూరులో జాప్యంతో పనులు నత్తనడకన సాగుతున్నాయన్న ఆరోపణలున్నాయి. బాపట్లలో అయితే పిల్లర్ల దశ కూడా దాటకపోగా, పిడుగురాళ్లలో కేవలం ఇప్పటికి రూ.180 కోట్ల పనులే జరిగాయి. అంటే కేంద్రం విడుదల చేసిన పూర్తి నిధులను కూడా వ్యయం చేయకుండా వైసీపీ ప్రభుత్వం మాయ చేసిందన్న ఆరోపణలు వస్తున్నాయి. మొత్తంమీద నిధులు కేంద్రానికి కాగా ఆర్భాటం వైసీపీది అన్నట్లుగా వైద్య కళాశాలల పరిస్థితి మారిందని బీజేపీ నాయకులు విమర్శిస్తున్నారు.

పిడుగురాళ్లలో హడావుడి ప్రారంభోత్సవం

పనులు పూర్తి కాలేదు కానీ పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి సమీపంలో ప్రభుత్వ వైద్య కళాశాలను వైసీపీ పాలకులు ప్రారంభించేశారు. నలభై ఏడున్నర ఎకరాల విస్తీర్ణంలో రూ.500 కోట్లతో కళాశాల, ఆస్పత్రిలను ఆరు బ్లాక్‌లలో నిర్మించాలని నిర్ణయించారు. ఈ ప్రకారం మెడికల్ కళాశాల, దానికి అనుబంధంగా ఆస్పత్రి, నర్సింగ్ కళాశాల కు మూడేళ్ల క్రితం శంకుస్థాపన చేశారు. నిధులు కొరతతో మూడు నెలలు ఆలస్యంగా పనులు ప్రారంభమయ్యాయి. ఇంకా పలు భవనాల నిర్మాణాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. భవనాలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావాలంటే మరో రెండేళ్ల సమయం పట్టేట్లు ఉంది. ఎన్నికల సమీపి స్తుండటంతో ఫిబ్రవరిలో హడావుడిగా ఓ బ్లాక్‌కు రంగులు వేసి నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థి అనిల్‌కుమార్, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిలు ప్రారంభోత్సవం చేసేశారు. ప్రారంభించిన భవనాల లోపల గదుల్లో ఎటువంటి సౌకర్యాలు నేటికి ఏర్పాటు చేయలేదు. మరో రెండు నెలల్లో ఆస్పత్రిని అందు బాటులోకి తీసుకొస్తామని ఫిబ్రవరిలో చెప్పినా ఇంతవరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంలా పనులు సాగుతున్నాయి. మెడికల్ కళాశాలపై చెప్తున్న అబద్ధపు మాటలను ఇకనైనా అధికార పార్టీ నేతలు మాను కోవాలని పల్నాడు ప్రజలు పేర్కొంటున్నారు.




● పిల్లర్ల దశ దాటని బాపట్ల మెడికల్ కళాశాల పనులు



● బ్రాహ్మణపల్లి సమీపంలో నిర్మాణంలో ఉన్న భవన సముదాయాలు

జిల్లా ఓటర్లు.. 17,34,858

- 16,176 మంది పెరుగుదల
- గురజాలలో అత్యధికం.. చిలకలూరిపేటలో అత్యల్పం



నరసరావుపేట, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కోసం వినియోగించే తుది ఓటర్ల జాబితాను ఎన్నికల అధికారులు సోమవారం విడుదల చేశారు. జనవరి 22న ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి కొత్తగా ఓటర్ల నమోదుతో పాటు చేర్పులు, మార్పులకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. ఇప్పటి వరకు వచ్చిన చేర్పులతో అనుబంధ ఓటర్ల జాబితాను సోమవారం విడుదల చేశారు. ఈ జాబితా ప్రకారం జిల్లాలో 17,34,858 మంది ఓటర్లుగా నమోదయ్యారు. గత జనవరి 22న విడుదల చేసి డ్రాఫ్టు ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 17,12,829 మంది ఓటర్లు ఉన్నారు. తుది జాబితాలో ఓటర్లు 22,029 మంది పెరిగారు. పురుషుల కంటే 41,651 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

నియోజకవర్గం	మహిళలు	పురుషులు	ఇతరులు	మొత్తం
నరసరావుపేట	1,19,596	1,13,152	30	2,32,778
చిలకలూరిపేట	1,18,205	1,08,332	49	2,26,646
సత్తెనపల్లి	1,23,635	1,18,400	12	2,42,047
పెదకూరపాడు	1,19,039	1,13,398	16	2,32,453
వినుకొండ	1,33,365	1,31,174	20	2,64,559
గురజాల	1,40,576	1,33,353	42	2,73,971
మాచర్ల	1,33,743	1,28,639	22	2,62,404
మొత్తం	8,88,159	8,46,508	191	17,34,858

ఎవరు గెలిచినా మీదే గెలుపు



జిల్లా స్థాయి కూపన్ నెం.1

పాఠకుని పూర్తి పేరు :

డోరు నెంబరు : వీధి పేరు :

గ్రామం/పట్టణం :

జిల్లా : పోస్టల్ పిన్‌కోడ్ : ఫోన్ నెం.

గుంటూరు ఉమ్మడి జిల్లాలోని ఒక్కొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్కు చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. గుంటూరు ఈస్ట్				
2. గుంటూరు వెస్ట్				
3. తాడికొండ				
4. ప్రత్తిపాడు				
5. మంగళగిరి				
6. తెనాలి				
7. పొన్నూరు				
8. బాపట్ల				
9. రేపల్లె				
10. వేమూరు				
11. మాచర్ల				
12. గురజాల				
13. వినుకొండ				
14. చిలకలూరిపేట				
15. నరసరావుపేట				
16. పెదకూరపాడు				
17. సత్తెనపల్లి				
మొత్తం:				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : శివశంకర్ దేవాలయం దగ్గర, వెంగళాయపాలెం, గుంటూరు రూరల్ మండలం, గుంటూరు జిల్లా


బొర్రా వెంకట అప్పారావుతో కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు

'యరపతినేని' దౌత్యం.. మెత్తబడిన 'బొర్రా'

- ఇండిపెండెంట్ నామినేషన్ విత్ డ్రా
- అప్పారావుతో ఫోన్ లో మాట్లాడిన చంద్రబాబు
- 'కన్నా' గెలుపుకు మార్గం సుగమం

సత్తెనపల్లి, ఏప్రిల్29: ఎన్నికల వేళ సత్తెనపల్లి నియోజకవర్గంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇన్నిరోజుల అసంతృప్తిగా ఉన్న జనసేన మాజీ నేత బొర్రా వెంకట అప్పారావు ఎట్టకేలకు చల్లబడ్డారు. గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దౌత్యంతో బొర్రా వెంకట అప్పారావు సోమవారం నామినేషన్ విత్ డ్రా చేసుకున్నారు.

జనసేన పార్టీలో బొర్రా క్రియాశీలకంగా పనిచేశారు. సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సీటు జనసేనకు కేటాయిస్తారని అప్పట్లో భావించారు. టీడీపీ మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణను నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించడంతో జనసేనకు చెందిన కొందరు నేతలు అసంతృప్తికి లోనయ్యారు. అందులో భాగంగా బొర్రా వెంకట అప్పారావు జనసేనకు రాజీనామా చేసి, ఇండిపెండెంట్‌గా ఎన్నికల బరిలో నిలిచారు. విషయం పార్టీ అధినేత వద్దకు చేరటంతో సత్తెనపల్లి ట్రబుల్‌షూటర్‌గా పేరొందిన యరపతినేనిని రంగంలోకి దించారు. చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రంగప్రవేశంచేసి బొర్రాతో సంప్రదింపులు జరిపారు. కన్నా, యరపతినేనిలు బొర్రాతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు కూడా బొర్రాతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. నేతల సంప్రదింపులతో మెట్టబడిన బొర్రా వెంకట అప్పారావు తన నామినేషన్ విత్ డ్రా చేసుకున్నారు. కన్నా లక్ష్మీనారాయణ గెలుపు కోసం తాను పనిచేస్తానని ప్రకటించారు. బొర్రాకు నియోజకవర్గ స్థాయిలో మంచి గుర్తింపు ఉండటంతో కన్నా గెలుపునకు మార్గం సుగమం అయ్యిందని పలువురు అంటున్నారు.


ప్రవీణ్ సమక్షంలో టీడీపీలో చేరిన మంగిసెట్టి శ్రీనివాసరావు, తదితరులు

అమరావతిలో వైసీపీకి భారీ షాక్

- వైస్ ఎంపీపీ మంగిసెట్టి, మరో 40 కుటుంబాలు టీడీపీలో చేరిక

అమరావతి, ఏప్రిల్ 29: మండల కేంద్రమైన అమరావతిలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. మండల వైసీపీ మాజీ కన్వీనర్, వైస్ ఎంపీపీ మంగిసెట్టి శ్రీనివాసరావు సోమవారం ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. భాష్యం ప్రవీణ్ స్థానిక గంటలమ్మ చెట్టు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాసరావుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీనివాసరావుతో పాటు వైసీపీ నాయకులు నిమ్మా వెంకటేశ్వరరావు, జెట్టి అమరేంద్ర, రాయల అప్పారావు, మంగిసెట్టి బుజ్జి, ఉమామహేశ్వరరావులతో పాటు సుమారు 40కుటుంబాలు టీడీపీలో చేరడం జరిగింది. వీరి చేరికతో అమరావతిలో కాపు సామాజిక వర్గానికి చెందిన వారు నాలుగు దఫాలుగా టీడీపీలో చేరారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగిసెట్టిని నివారించేందుకు విఫలయత్నం

వైసీపీ నేతలు మంగిసెట్టి శ్రీనివాసరావు టీడీపీలో చేరుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి.. శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి పార్టీ మారకుండా చేసేందుకు విఫలయత్నం చేశారు. శ్రీనివాసరావుతో వసంతకుమారి మంతనాలు జరిపి తిరిగి కారు వద్దకు వచ్చి శ్రీనివాసరావును కారులోకి ఎక్కించింది. అకస్మాత్తుగా జరిగిన సంఘటనకు శ్రీనివాసరావు అభిమానులు కారుకు అడ్డుగా నిలబడి కారులోనుండి శ్రీనివాసరావును కిందకుదింపారు. వసంతకుమారి వెళ్లిపోగానే ప్రవీణ్ శ్రీనివాసరావుకు భరోసా ఇచ్చి పార్టీ చేరిక కార్యక్రమానికి తీసుకుని వెళ్లారు.

2న యూటీఎఫ్ రాష్ట్ర విద్యాసదస్సు

గుంటూరు(విద్య), ఏప్రిల్29: ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవంలో భాగంగా మే2న బాపట్లలో రాష్ట్ర విద్యా సదస్సు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ మేరకు గుంటూరులోని కార్యలయంలో సోమవారం పోస్టర్స్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం కళాధర్, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షులు వెంకటేశ్వర్లు, శివ పార్వతి, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసమే బీజేపీతో పొత్తు

- ఏ ఒక్క ముస్లింకి అవమానం జరిగినా రాజీనామా చేస్తా
- గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని


మందపాడులో మాట్లాడుతున్న డాక్టర్ పెమ్మసాని, పక్కన శ్రావణ్‌కుమార్

మేడికొండూరు, ఏప్రిల్ 29: రాష్ట్రాభివృద్ధి కోసమే బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సి వచ్చిందని, తాను ఎంపీగా గెలిచిన తరువాత ఏ ఒక్క ముస్లింకు అవమానం జరిగినా తన పదవికి రాజీనామా చేస్తానని, ఇది అల్లా సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం మండలంలోని కొర్రపాడు, మందపాడు, వరగాని, సిరిపురం గ్రామాల్లో జరిగిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం అప్పులమయం, రాజధాని ముందుకు వెళ్లే పరిస్థితి లేదు, పోలవరం ఆగిపోయింది, జలజీవన్ మిషన్లో కొన్ని వేల కోట్లు ఉన్నాయి, రాష్ట్రానికి 20 లక్షల మంజూరై ఉన్నాయి. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకువచ్చి వీటికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు కలిపితే రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో చూడవచ్చని తెలిపారు. ఇవన్నీ జరగాలంటే కేంద్ర ప్రభుత్వంతో విభేదిస్తూ కూర్చుంటే పనులు కావనే వాస్తవాన్ని ముస్లిం సోదరులు అర్థం చేసుకోవాలని కోరారు. కేంద్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. జాతీయ నాయకుడైన చంద్రబాబు నాయుడు ఎన్నో అవమానాలను భరించి బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు, గతంలోను బీజేపీతో పొత్తుకున్నా ఏ ముస్లింకు అన్యాయం జరగనీయలేదని అన్నారు. అబ్దుల్ కలామ్ వంటి వారిని రాష్ట్రపతిని చేసిన ఘనత చంద్రబాబుదని కొనియాడారు. జగన్ హయాంలో ఎంతమంది ముస్లింలకు అన్యాయం జరిగిందో ఆలోచించాలన్నారు. టీడీపీ బీజేపీకి మద్దతు ఇవ్వటం తప్పంటే మరి


ప్రచార సభకు హాజరైన ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు

వైసీపీ గెలిస్తే ఎవరికి మద్దతిస్తారో చెప్పాలన్నారు. జగన్ కేసుల కోసం బీజేపీకి అడిగీ అడగకముందే మద్దతు ఇవ్వడం నిజం కాదా అని డాక్టర్ పెమ్మసాని ప్రశ్నించారు. రాజ్యసభతో కలిపి 31మంది ఎంపీలుంటే ఏనాడైన ముస్లింలకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించారా అని అడిగారు. నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్లు విషయాన్ని తాము ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

తాడికొండ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి తెనాలి శ్రావణకుమార్ మాట్లాడుతూ నాడు చంద్రబాబును నమ్మి రైతులు 33వేల ఎకరాల భూమిని ప్రభుత్వానికి ఇచ్చారు. అసెంబ్లీ సాక్షిగా జగన్ అమరావతి రాజధానిగా అంగీకరించి మోసం చేశాడు. అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతిని సర్వనాశనం చేశాడని విమర్శించారు. తాను ఇక్కడే ఇళ్లు కట్టుకున్నానని, చంద్రబాబు చెప్పిన రాజధాని కంటే గొప్పగా అమరావతిని తీర్చిదిద్దుతానని జగన్ చెప్పలేదా అని అడిగారు. రాష్ట్రం మధ్యలో ఉన్న ప్రాంతాన్ని రాజధానిగా అందరూ అంగీకరించినందునే ఇక్కడ రాజధాని ఏర్పాటు అయిందని అన్నారు. రాజధాని పూర్తయితే మన పిల్లల ఉద్యోగాలు వస్తాయని, మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆశపడి ప్రభుత్వానికి భూములు ఇస్తే వైసీపీ అధికారంలోకి వచ్చాక అమరావతిని సమూలంగా నాశనం చేయడం కాకుండా మూడు రాజధానులని జగన్మోహన్ రెడ్డి ప్రజల్ని మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు. ర్యాలీలో మాజీ జడ్పీటీసీ సభ్యులు గుంటుపల్లి సాంబశివరావు, పాములపాటి శివన్నారాయణ, ఫిరంగిపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నార్నె శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు గడ్డం రాంబాబు, షేక్ అబ్దుల్ గఫూర్, మర్రిపూడి రాంబాబు, కడియాల గణేష్, తాడికొండ జనసేన నాయకుల బేతపూడి విజయశేఖర్ తదితరులతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం

- టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

పెదకాకాని, ఏప్రిల్ 29: ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని గుంటూరు పార్లమెంట్ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ప్రతి సోమవారం పెదకాకాని స్వస్థితశాల(తోట)లో జరిగే ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ కాకాని స్వస్థతశాల గురించి తెలుసుకున్నామని, ఎంతో మహిమాన్విత ప్రదేశంగా ఆయన కొనియాడారు. వేలాదిమంది భక్తులు ఇక్కడికి వచ్చి జరిగే ప్రార్థనలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉన్నారు. క్రీస్తు బోధనలో శాంతి, దయ, కరుణ, ప్రేమ వంటి వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని, అప్పుడే ప్రపంచశాంతి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. అనంతరం డాక్టర్ జె.శామ్యూల్ కిరణ్‌చే ప్రత్యేక ప్రార్థనలు జరిపించి, ఆశీర్వచనం పొందారు. కార్య


స్వస్థితశాలలో పెమ్మసాని, ధూళిపాళ్ల, శ్రావణ్‌కుమార్, నసీర్ తదితరులు

క్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు), తెనాలి శ్రావణ్‌కుమార్(తాడికొండ), మొహమ్మద్ నసీర్ అహ్మద్(గుంటూరు తూర్పు), బీసీ సంఘం నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, పెదకాకాని మండల టీడీసీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


పైపును పగలకొట్టడంతో వృధాగా పోతున్న తాగు నీరు

జగన్ సభ కోసం తాగునీరు పైప్‌లైన్ ధ్వంసం

పొన్నూరుటౌన్, ఏప్రిల్29: పొన్నూరు పట్టణంలో సోమవారం జరిగిన వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి సభ కోసం మంచినీటి పైప్‌లైన్ ధ్వంసం చేసిన సంఘటన చోటు చేసుకుంది. పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో సోమవారం సీఎం సిద్ధం సభ జరిగింది. ఈ సభ కోసం బారికేడ్లు పాతేందుకు రోడ్లకు యంత్రాలతో డ్రిలింగ్ చేశారు. రేపల్లె బస్టాండ్ సెంటర్ వద్ద డ్రిలింగ్ చేస్తుండగా మంచినీటి పైప్ లైన్ ధ్వంసమై నీరు ఎగజిమ్మి వృధాగా పోయింది.

ప్రభుత్వాస్పత్రిలో రోగులకు షాక్ ట్రీట్‌మెంట్

- రూ.10 లక్షలతో ఈసీటీ పరికరాలు ఏర్పాటు

గుంటూరు (మెడికల్), ఏప్రిల్ 29: గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి మానసిక వ్యాధుల వైద్య విభాగంలో కొత్తగా షాక్ ట్రీట్‌మెంట్ (ఎలక్ట్రో కన్వల్షన్ థెరపీ/ ఈసీటీ) చికిత్సలను అందుబాట్లోకి తెచ్చారు. సోమవారం జీజీహెచ్ మానసిక జబ్బుల వైద్య విభాగంలో రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన ఈసీటీ రూమ్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ వై కిరణ్‌కుమార్ ప్రారంభించారు. మత్తు వైద్య నిపుణుల సహకారంతో రోగులకు సైకియాట్రిస్టులు షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తారని ఆయన వివరించారు. దాతలు శ్రీనివాస్, రాంబాబు, శోభన్‌బాబు షాక్ ట్రీట్‌మెంట్ ఛాంబర్ ఏర్పాటుకు తగిన తోడ్పాటు అందించినట్లు డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మానసిక జబ్బుల వైద్యవిభాగాధిపతి డాక్టర్ ఎస్.ఉమాజ్యోతి, మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ నరేష్‌బాబుకు థామస్ వైట్ క్లౌడ్ అవార్డ్

గుంటూరు (మెడికల్) ఏప్రిల్ 29: గుంటూరు నగరానికి చెందిన సీనియర్ స్పైన్ సర్జన్ డాక్టర్ జె.నరేష్‌బాబు, సర్వైకల్ స్పాండిలోసిస్ వ్యాధిపై సమర్పించిన పరిశోధన పత్రానికి అంతర్జాతీయ స్థాయిలో థామస్ వైట్ క్లౌడ్ అవార్డు లభించింది. కాలిఫోర్నియాలోని శాండియాగోలో ఇటీవల జరిగిన స్కోలియోసిస్ రీసెర్చ్ సొసైటీ 31వ వార్షిక సదస్సులో డాక్టర్ నరేష్‌బాబు ఈ అవార్డు అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా అందిన 1500 పరిశోధన పత్రాలను పరిశీలించి తొలి 100 పేపర్లను పోడియం ప్రదర్శనకు ఎంపిక చేశారు. వీటిలో మొదటి 15 పేపర్లు అవార్డుకు ఎంపిక చేశారు. ఇందులో కూడా న్యాయ నిర్ణేతలు, డాక్టర్ల పోల్ ఆధారంగా ఉత్తమ పరిశోధన పత్రాన్ని ఎంపిక చేశారు. సోమవారం గుంటూరులోని మల్లిక స్పైన్ సెంటర్‌లో డాక్టర్ నరేష్‌బాబు విలేకర్లతో మాట్లాడుతూ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.


అవార్డు అందుకుంటున్న డాక్టర్ నరేష్‌బాబు

బాబాయిని చంపిన
యువకుడికి జీవిత ఖైదు

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 29: స్వల్ప వివాదం నేపథ్యంలో బాబాయిని చంపినట్టు నేరం అంగీకరించటంతో నిందితుడు పట్టణంలోని క్రిష్టియన్ పాలెంకు చెందిన రేపూడి కళ్యాణ్‌బాబు (29)కు జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి ఎన్.సత్యశ్రీ సోమవారం తీర్పు వెలువరించారు. ఈ ఏడాది జనవరి 6న రేపూడి రాజు తన ఇంటి ఆవరణలో నిద్రిస్తుండగా కళ్యాణ్ బాబు పాత వివాదం నేపథ్యంలో కట్టెను తీసుకొని విచక్షణా రహితంగా దాడి చేశాడు. ఈ ఘటనలో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య కోటేశ్వరమ్మ పోలీసులకు ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసుకున్న సీఐ ఏ.భాస్కర్ నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలుచేశారు. కోర్టులో చేసిన నేరం గురించి న్యాయాధికారి నిందితుడిని ప్రశ్నించగా కల్యాణ్‌బాబు నేరం అంగీక రించాడు. దీంతో జడ్జి పై విధంగా శిక్షను వెలువరించారు.



రేపూడి కళ్యాణ్ బాబు(ఫైల్)

జొన్న పంట దహనం..

- రూ. 2 లక్షల నష్టం ● వైసీపీ దుండగుల దుశ్చర్య

కారంపూడి, ఏప్రిల్ 29: చేతికొచ్చిన పంటను సైతం వదలడం లేదు వైసీపీ దుండగులు. నోటి కాడికి వచ్చిన జొన్నపంటను నిర్దాక్షిణ్యంగా తగులబెట్టిన ఘటన మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున జరిగింది. గ్రామానికి చెందిన కొమ్ము ఏసోబు ఐదెకరాల్లో జొన్న సాగుచేశారు. ఆదివారం పంటను కోసి బోరాల్లోకి ఎత్తి పొలంలోనే ఉంచాడు. సోమవారం ఉదయం వచ్చి చూసేసరికి బోరాలు కాలిపోయి ఉన్నాయి. రూ.2 లక్షల దాకా నష్టం వాటిల్లిందని బాధితుడు ఏసోబు తెలిపారు.

ఏసోబు గ్రామంలో టీడీపీ పక్షాన చురుకుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల అభ్యర్థి బ్రహ్మారెడ్డిలు పెదకొదమగుండ్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఏసోబు, అతని మేనల్లుడు ఏసుబాబులు పాల్గొని గ్రామం నుంచి జనసమీకరణ కూడా చేశారు. అంతేకాక ఈనెల 24న జరిగిన కూటమి అభ్యర్థి బ్రహ్మారెడ్డి నామినేషన్‌కు వెళ్లారు. దీంతో వైసీపీ నేతలు అతనిపై కక్ష పెంచుకున్నారు. పార్టీ


తగులబడిన జొన్న పంట, బూడిదైన పంటను చూపుతున్న ఏసోబు

మారాలని, వైసీపీ కండువా కప్పుకోవాలని బెదిరింపులకు దిగారు. అందుకు వారు అంగీకరించలేదు. దీంతో చేతికొచ్చిన పంటను నిర్దాక్షిణ్యంగా తగులబెట్టారు. కాగా బాధితుడు ఏసోబు కారంపూడి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇదే గ్రామంలో ఈనెల 20న ఎస్సీ సామాజిక వర్గానికిచెందిన కొమ్ము పేరయ్యకు చెందిన నీళ్ల మోటారు, పైపులను ధ్వంసం చేశారు. ఈనెల 18న ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు నామినేషన్‌కు జనసమీకరణ చేశాడనే కక్షతోనే పేరయ్యకు ఆస్తినష్టం కలిగించారు వైసీపీ రౌడీ మూకలు. గ్రామంలో దళితులను టార్గెట్ చేస్తూ దాడులు జరుపుతున్నారు.


శ్రీకృష్ణదేవరాయలుతో కేక్ కట్ చేయిస్తున్న జీవీ ఆంజనేయులు, మక్కెన, ధారూనాయక్

అధికారంలోకి రాగానే ఇంటింటికి తాగు నీటి కుళాయి ..

- నరసరావుపేట ఎంపీ అభ్యర్థి శ్రీ కృష్ణ దేవరాయలు
- బొల్లా అవినీతి, అక్రమాలపై విచారణ చేయిస్తా.. జీవీ ఆంజనేయులు

బొల్లాపల్లి, ఏప్రిల్ 29 : ఇప్పటికే తాను వరికపుడిసెల అనుమతులు తీసుకువచ్చానని, కూటమి ప్రభుత్వం రాగానే జీవీ ఆంజనేయులతో కలసి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేసి ఇంటింటికి తాగు నీటి కుళాయిని ఏర్పాటు చేస్తామని నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మండలంలోని సోలాయపాలెం, గండిగనుమల, దోమలగుండం, దోమల గుండం తండా, మేకల దిన్నె, అయ్యన్నపాలెం, గుమ్మనం పాడు, గరికపాడు, పమిడిపాడు గ్రామాల్లో సోమవారం వినుకొండ నియోజక వర్గ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయుల, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులతో కలసి లావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కృష్ణాజలాలను బొల్లాపల్లి మండలానికి తీసుకు వస్తామన్నారు. బ్రహ్మనాయుడు అవినీతి, అక్రమాలపై విచారణ చేయిస్తామన్నారు. గ్రామాల్లో తాగు నీరు లేక అల్లాడి పోతుంటే ఎమ్మెల్యే బొల్లా ఈ ఐదు సంవత్సరాల్లో కనీసం ఒక్కసారైనా గ్రామాల్లో వెళ్ళిన దాఖలాలు ఉన్నాయా? అని పశ్నించారు. టీడీపీ హయాంలో వేసిన రోడ్ల మీదనే ఇప్పటికీ ప్రజలు తిరుగుతున్నారన్నారు. గ్రామాల్లో కనీసం మురుగు కాలువలు కూడా కట్టించేందుకు చేతగాని దద్దమ్మలు వైసీపీ నేతలని దుయ్యబట్టారు. సూపర్ 6 పథకాలను వివరించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగులకు రూ.6 వేలు, వృద్ధులకు రూ.4వేలు పించన్లను అందచేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తదితర పథకాల గురించి వివరించారు. శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. మంచి, చెడును చూసి ఓటు వేయాలన్నారు. అహంకార ఎమ్మెల్యేను గద్దె దించాలని పిలుపునిచ్చారు. బొల్లాపల్లి మండలంలో ప్రతి ఊరు ప్రచారానికి వచ్చిన కూటమి నాయకులకు ప్రజలు బ్రహ్మారథం పట్టారు. ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు జన్మదినం సందర్భంగా ప్రతి గ్రామాలో కేక్‌ను కట్ చేసి కృష్ణ దేవరాయలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో పార్టీ నేతలు ధారూనాయక్, గోవిందు నాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, జారు నాయక్, కోట నాయక్, హనుమా నాయక్, ఆరికట్ల వాసుదేవరెడ్డి, బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, అర్దలపూడి శ్రీనివాసరావు, ఆళ్ళ మన్నెయ్య, గోనుగుంట్ల వెంకటేశ్వర్లు, వెలిశెట్టి నరసింహారావు, యర్రంశెట్టి జయరావు, పరిటాల రామచంద్రయ్య తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కూటమి సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తదితరులు

ప్రజలను నయవంచన చేస్తున్న జగన్

- పొన్నూరు కూటమి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పొన్నూరుటౌన్, ఏప్రిల్29: పొన్నూరు ప్రజలను మరోసారి నయవంచన చేయటానికి జగన్మోహన్‌రెడ్డి పొన్నూరు వస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ధ్వజమెత్తారు. చింతలపూడి డీవీసీ కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఒక ఛాన్స్‌ను ఉపయోగించుకొని రాష్ట్రాన్ని జగన్, పొన్నూరులో కిలారి వెంకట రోశయ్య దోచుకున్నారన్నారు. పొన్నూరు ప్రజల సంపద రూ.2,540 కోట్లు దోచుకున్నారని సాక్ష్యాలతో సహా ప్రజాచార్జి షీట్‌ను దాఖలు చేశామన్నారు. తాము ఆరోపణలు చేసిన ప్రతిసారి జగన్ రెడ్డి ఎమ్మెల్యే రోశయ్యను పిలిపించి కప్పం కట్టించుకొని పంపించి వేశారని ఎద్దేవా చేశారు. పొన్నూరులో రేషన్, మద్యం, గంజాయి మాఫియా, సెటిల్‌మెంట్లు ఐదేళ్ల కాలంలో చెలరేగిపోయారని ఆరోపించారు. రేషన్ వ్యాపారి దళితుడైన అంజి బర్నబాసు అనే వ్యక్తిని ఎమ్మెల్యే అయిన అనుచరులు కిరాతకంగా హత్య చేసారని ఆరోపించారు. అనమర్లపూడి గ్రామంలో 50 ఏళ్లగా హక్కుల కోసం పోరాడుతున్న దళితుల భూములు 50 కోట్లు విలువ చేసే 22 ఎకరాల భూమిని ఎమ్మెల్యే రోశయ్య బినామి దారులకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ధ్వజమెత్తారు. ధాన్యం, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రైతులను దోచుకున్నారని ఆరోపించారు. పొన్నూరు పట్టణంలో అమాయిక ఆర్యవైశ్యులను బెదిరించి రోడ్డు విస్తరణ పేరుతో అడ్డగోల్లుగా భవనాలను కూల్చివేశారన్నారు. పాదయాత్ర సందర్భంగా కొమ్మమూరు కాల్వ, హైలెవల్ ఛానల్ ఆధునికీకరణ గురించి మాట్లాడిన జగన్ ఐదేళ్ల కాలంలో ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. గుంటూరు ఛానల్ అభివృద్ధికి తాము తెచ్చిన నిధులు కూడా వదిలేసారని ఆరోపించారు. చేబ్రోలులో వికలాంగుడైన ముస్లి మైనార్టీ హత్య, నారాకోడూరులో మార్కెట్ యార్డు ఉద్యోగి బాషా హత్యపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రజలను నయవంచన చేసిన జగన్ రెడ్డి పొన్నూరు ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని నరేంద్ర డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జనసేన చేబ్రోలు మండల అధ్యక్షుడు చందు శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, దేశంశెట్టి సూర్య, తదితరుల తోపాటు టీడీపీ, బిజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మల్లెల వెంకటరావు, పాల్గొన్న దళిత సంఘ నాయకులు

దళితులపై జగన్‌ది కపట ప్రేమ

- మాలమహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకటరావు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 27: నా ఎస్సీ, ఎస్టీ అన్ని చెప్పి కపట ప్రేమ చూసి ఆయా వర్గాల ఓట్లతో గద్దెనెక్కిన సీఎం జగన్‌ను గద్దెదించటమే లక్ష్యంగా మాలలు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తారని మాలమహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు తెలిపారు. సోమవారం అరండల్‌పేటలోని ఓ హోటల్లో మాలల ఐక్యసంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలకు మేనల్లుడిగా చెప్పుకునే జగన్ మాలలనే హత్య చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నమ్మి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకు వస్తే ఎస్సీలనే హత్యలు చేసి శవాలను ఇళ్లకు పంపించిన ఘనుడు జగన్ అని విమర్శించారు. రాజ్యాంగం నిర్దేశించిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను మొత్తం రద్దు చేసి రూ.70 వేల కోట్లు సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించారన్నారు. రానున్న ఎన్నికల్లో మాల సంఘాల ఐకాస టీడీపీకి సంపూర్ణ మద్దతు తెలియచేస్తూ, ఆ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కొండపల్లి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

శక్తివంతమైన ప్రాంతం అమరావతి

- 1595వ రోజుకు చేరుకున్న ఆందోళనలు



వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, ఏప్రిల్ 29: అమరావతిని నాశనం చేద్దామనుకుంటే వైసీపీ వారికి తగినశాస్తి జరుగుతుందని 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు అన్నారు. అమరావతి జోలికి వచ్చి ఇప్పటికే వైసీపీ పాలకులు భ్రష్టు పట్టి పోయారని అన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్‌ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న ఆందోళనలు, నిరసన దీక్షలు సోమవారం నాటికి 1595వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, శక్తివంతమైన అమరావతి జోలికివచ్చి సీఎం జగన్‌రెడ్డి ఇంటికి వెళ్లటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చేది విజనరి ప్రభుత్వమన్నారు. అమరావతిని నిలబెడతారన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాల్లో ఆందోళనలు కొనసాగాయి.

79,660 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 90,353 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 79,660 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 53,394 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8000	17000
నెంబరు. 5	9000	14500
273	10000	14500
341	9500	16500
4884	10000	15000
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20500
బ్యాడిగి	9500	15000
దేవనూరు డీలక్స్	8500	15000
తెల్లకాయలు	5000	11500

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.55
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	138, 147,158
చికెన్ విత్ స్కిన్	264.00
చికెన్ స్కిన్ లెస్	274.00



లక్ష్మీనారాయణ, బ్రహ్మారెడ్డిలను సన్మానిస్తున్న కాపు నేతలు

కాపుల ద్రోహి జగన్

● ఆయన ఒక ధన పిశాచి, దురాశాపరుడు ..

● కాపుల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి కన్నా ధ్వజం

● ప్రజలకు అండగా ఉంటా .. మాచర్ల కూటమి అభ్యర్థి జూలకంటి

దుర్గి, ఏప్రిల్ 29: కాపులకు రాజకీయ భవిష్యత్ ఉండకూడదనే ధ్యేయంతో జగన్ పనిచేస్తున్నారని, అందుకే ఓడిపోయే సీట్లను కాపులకు కేటాయిస్తున్నాడని, కాపుల ద్రోహిగా జగన్ చరిత్రలో మిగిలిపోతారని మాజీ మంత్రి, సత్తెనపల్లి అసెంబ్లీ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన దుర్గిలోని ముటుకూరు రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన కాపుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాచర్ల కూటమి అభ్యర్థి జూల కంటి బ్రహ్మారెడ్డితో కలిసిపాల్గొన్నారు. కన్నా మాట్లాడుతూ.. అనేక కేసుల్లో ముద్దాయిగా ఉండి 16 నెలలు జైలు శిక్ష అనుభవించిన జగన్, ఒక్క ఛాన్సు అంటూ సింపతీతో ప్రజల ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టాడని మండిపడ్డారు. ప్రజలు నమ్మి ఒక్క అవకాశం ఇస్తే మద్యం, ఇసుక, మైన్స్, యర్రచందనం, గంజాయి ఇలా అన్నిట్లో అక్రమార్జన చేసి కోట్లకు పడగలెత్తారన్నారు. జగన్ ఓ ధన పిచాచీయని, దురాశాపరుడని దుయ్యబట్టారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పవన్‌కల్యాణ్ పోరాడుతుంటే, ఆయన వ్యక్తిగత జీవితంపై జగన్ దూషలకు దిగటం సిగ్గుమాలినతనమన్నారు. నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకు మేలు చేయాలని రాజకీయం చేశారని, జగన్ ప్రజలను దోచుకోవడమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. సొంత బాబాయిని హత్యచేయించి, చెల్లెళ్లను రోడ్లపాలు చేసిన క్రూరుడని జగన్ అని అన్నారు. ఇలాంటి వ్యక్తి మరోమారు అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రజల పరిస్థితేంటని ఆందోళన వ్యక్తం చేశారు. కాపులంతా ఐక్యంగా ఉండి రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, అసెంబ్లీ అభ్యర్థి బ్రహ్మారెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అభివృద్ధి కావాలో.. అరాచకం కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కనీసం ప్రజలకు తాగునీరు ఇవ్వగలిగాడా అని ప్రశ్నించారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి దాడులకు పాల్పడుతున్నారని, ఇకపై నియోజకవర్గ ప్రజలకు అండగా బ్రహ్మారెడ్డి ఉన్నాడన్న సంగతిని మర్చిపోవద్దని పిన్నెల్లి సోదరులకు గుర్తుచేశారు. అనంతరం లక్ష్మీనారాయణ, బ్రహ్మారెడ్డిలను గజమాలతో సన్మానించారు. సమావేశంలో జనసేన జిల్లా కార్యదర్శి పులి హరి, బీజేపీ మండల అధ్యక్షుడు వెలిదండి శ్రీనివాసరావు, తోటకూర శ్రీను, రుద్రాల రవి, సూరె వెంకటేశ్వర్లు, ఆకుల చిన చెన్నయ్య, సూరె బాలసుబ్బారావు, మాగులూరి నారయ్య, మేకల దాను, కటకం రామారావు, జక్కా ఏడుకొండలు, మేకల రామారావు, మిర్యాల సుబ్బారావు, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూలకంటి శోభారాణి ఎన్నికల ప్రచారం

మాచర్ల అసెంబ్లీ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి దుర్గిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్ 6 పథకాలను వివరించారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, బ్రహ్మారెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



మాచర్లలో కాపుల ఆత్మీయ సమావేశంలో పార్టీలో చేరిన వారితో కన్నా, జూలకంటి

కారంపూడి, మాచర్లలో కాపుల ఆత్మీయ సమావేశం ..

కారంపూడి/మాచర్లటౌన్: కారంపూడి బస్టాండ్‌సెంటర్లోని ఆంజనేయస్వామి కల్యాణ మ డపంలో జనసేనపార్టీ మాచర్ల నియోజకవర్గ అధ్యక్షుడు బూసా రామాం జనేయులు అధ్యక్షతన కాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జూలకంటి మాట్లాడుతూ.. అరాచక శక్తుల ఆట కట్టించే సమయం ఆసన్న మైందన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బట్టువారిపల్లె మాజీ సర్పంచ్ చింతకాయల ఆదినారాయణతో పాటు కారంపూడి వడ్డెరసంఘ నేతలు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, కాపు సంఘ నేతలు కర్నా సైదారావు, నున్నా జనార్ధన్, పయ్యావుల సోమయ్య, కేశానుపల్లి కృష్ణబాబు, లక్ష్మీనా రాయణ, హనుమంతురావు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక .. మండలంలోని చినగార్లపాడుకు చెందిన యాదవ సామాజిక వర్గీయులు 25 కుటుంబాలు చినకొదమగుండ్లలో కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. బ్రహ్మారెడ్డి వారికి పసుపు కండు వాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన కాపుల ఆత్మీయ సమ్మేళనంలో కన్నా లక్ష్మీనారాయణ, బ్రహ్మారెడ్డిలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. దనార్జనే ధ్యేయంగా రాజకీయాల్లో వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రంలో దోపిడీ వ్యవస్థకు అధిపతిలా వ్యవహరిస్తున్నారన్నారు. అధికారం, పోలీసులను అడ్డుపెట్టుకొని అరాచకాలు చేస్తున్నారన్నారు. కాపు సామాజిక వర్గం ఎవరికీ బయపడేది కాదన్నారు. కాపులంగా ఐక్యంగా ఉండి శ్రీకృష్ణదేవరాయలు, జూలకంటి బ్రహ్మారెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాంతి, కాపు నేతలు అమ్మా శ్రీనివాసనాయుడు, నక్షత్రపు ప్రసాద్, బూసా రామాంజినేయులు, పసుపులేటి బ్రహ్మానాయుడు, కుర్రాకుల కోటేశ్వరరావు, రామిశెట్టి సైదారావు, గొబ్బూరి సుబ్బయ్య, బీమా కృష్ణమూర్తి, శివారెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా చేరికలు ..

మాచర్లరూరల్ : రెంటచింతల మండల పాలువాయి సర్పంచ్ మండలపు విజయలక్ష్మి కుమారుడు హనిమిరెడ్డి సోమవారం పోలగాని బ్రహ్మం ఆధ్వర్యాన టీడీపీలో చేరారు. ఆయనతో పాటు సుమారు 100 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. అలాగే పాలువాయి సొసైటీ మాజీ అధ్యక్షుడు తేలుకుట్ల కోటిరెడ్డి టీడీపీలో చేరారు. కన్నా లక్ష్మీనారాయణ, బ్రహ్మారెడ్డిలు వారికి టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

సేవకుడినై సేవలందిస్తా .. బ్రహ్మారెడ్డి



బాణసంచాతో విజయ సంకేతాన్ని చూపిస్తున్న జూలకంటి

రెంటచింతల: జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం మండలంలోని మంచికల్లు, జెట్టిపాలెం, ముత్యాలంపాడు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఆయనకు బ్రహ్మారథం పట్టారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ దళితుడ్ని చంపి మృతదేహాన్ని డోర్ డెలివరీచేసిన పార్టీకి ఓట్లు వేస్తారో.. లేకుంటే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంక్షిస్తూ, అండగా ఉండే టీడీపీకి ఓటు వేస్తారో మీరే తేల్చుకోవాలని ప్రజలకు సూచించారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు సేవకు డిగా ఉంటానని బ్రహ్మారెడ్డి అభ్యర్థించారు. కార్యక్రమంలో యరపతినేని మట్టయ్య, యరపతినేని మహేష్, శీలంనేని రమేష్, శివ,గోగుల వెంకట్రామిరెడ్డి,సీతారెడ్డి,ప్రభురాజ్‌యాదవ్,గొట్టం శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ముందుగా మంచికల్లు అడ్డరోడ్డు వద్ద నుంచి కూటమి నేతలు, కార్యకర్తలు 200 ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

● సర్వసభ్య సమావేశంలో ఉపాధ్యక్షుడు జాన్

దాచేపల్లి, ఏప్రిల్ 29: వేసవిలో గ్రామాలో●ల తాగునీటి సమస్య లేకుండా చూడాలని దాచేపల్లి మండలపరిషత్ ఉపాధ్యక్షుడు కందుల జాన్ అధికారులను కోరారు. సోమవారం దాచేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మీటింగ్ కార్యాలయంలో జరిగింది. ఇప్పటివరకు ఎంపీపీగా కొనసాగిన పెద గార్లపాడు గ్రామ ఎంపీటీసీ కటకం జయశ్రీ అనారోగ్యంతో సెలవు పెట్టడంపై ఉపాధ్యక్షులుగా వున్న కందుల జాన్ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సోమయ్య మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సమస్య, బోర్లు ఏర్పాటు, విద్యుత్ మోటర్ల అమరికపై వివరించారు. సమావేశంలో జడ్‌పిటిసి మూలగుండ్ల కృష్ణకుమారి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ లింగారెడ్డి, ఈవోపీఆర్డీ జోషిరాజు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ మేనిఫెస్టో తుస్సుమంది

● కూటమి ప్రభుత్వంలో ఇంటివద్దకే రూ. 4 వేల పింఛన్

● వైసీపీ హయాంలో బీసీలపై అక్రమ కేసులు, అఘాయిత్యాలు

● ఎన్నికల ప్రచారంలో యరపతినేని



ప్రచార ర్యాలీలో మేకపిల్లను ఎత్తుకొని పర్యటిస్తున్న యరపతినేని

పిడుగురాళ్ల, ఏప్రిల్ 29: వైసీపీ మేనిఫెస్టో తుస్సుమందని ఆ పార్టీ నేతలే ఉసూరు మంటూ వెల్లడిస్తున్నారని గురజాల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని కోనంకి, పాతగణేశునిపాడు గ్రామాలలో ఆయన ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ.. టీడీపీ అధికా రంలోకి వచ్చాక రూ.4వేల ఫింఛన్‌ను అందజేయడం జరుగుతుందని, మీకు పింఛన్ రూ. 3 వేలు పింఛన్ ఇచ్చే జగన్ కావాలా? రూ. 4 వేలు ఇచ్చే చంద్రబాబు కావాలా? అని ప్రశ్నించారు. జగన్ ఇస్తానన్న రూ.3వేలతో ప్రతి పింఛన్ దారుడు ఐదేళ్లలో రూ.40 వేలకు పైగా నష్టపోతున్నాడన్నారు. కోనంకి గ్రామంలో టీడీపీ అధికారంలో వున్నప్పుడు 250 మందికి ఇళ్లపట్టాలు ఇస్తే వైసీపీ మూకలు అడ్డుకోవడంతో పాటు అరాచకాలు సృష్టించారన్నారు. ఐదేళ్లలో కోనంకిలో ఏమి అభివృద్ధి చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ హయాంలో గిరిజన తండాలో విద్యుత్, మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు. కోనంకిలో దళిత కుటుంబానికి చెందిన యోహాన్‌ను చిత్రహింసలు పెట్టి కొట్టిచంపే శారన్నారు. కోనంకి, పాతగణేశునిపాడులో వైసీపీ నేతల చేతుల్లో అవమానాలకు గురైన ప్రతి కార్యకర్త తనకు గుర్తుందని, టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక అవమానపడ్డ ప్రతిఒక్కరి గౌర వాన్ని పెంచుతానన్నారు. వైసీపీ నేతలు మట్టి, మద్యం విక్రయిం చుకొని కోట్లు గడించారని, కోనంకిలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మరేమి లేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక గ్రామంలో మరింత అభివృద్ధి సాధిస్తామే తప్ప కక్ష సాధింపుకు పాల్పడే ఉద్దేశం లేదన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. అభివృద్ధికి అధికారం కావాలే తప్ప వైసీపీ నేతల్లాగా అరాచకాలకు పాల్పడకూడదన్నారు. జంగా కృష్ణమూర్తి, నేను ఎమ్మెల్యేలుగా పనిచేసినా అభివృద్ధిలో పోటీపడ్డామన్నారు. నాయకత్వ లక్షణాలున్న వారెవరైనా ప్రజల సమస్యలు సావధానంగా వినాలే తప్ప వారిపై ఆగ్రహం వ్యక్తం చేయకూడదని, పల్లెగుంత గ్రామంలో గత రాత్రి సమస్య అడుగుతున్న గ్రామస్తులతో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన విధానాన్ని చూస్తే ఓటమి భయం పట్టుకుందన్నారు. నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జడ్పీటీసీ వెంకట కోటయ్య మాట్లాడుతూ వైసీపీ పాలనలో బీసీలకు ఏ న్యాయం జరుగదన్న విషయం తమ కుటుంబాన్ని చూసిన వారెవరికైనా అర్థమవుతుందన్నారు. ఈ సందర్భంగా కోనంకి, పాతగణేశునిపాడు గ్రామాలలో టీడీపీ శ్రేణులు యరపతినేనికి గజమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వున్నం నాగమల్లికార్జునరావు, నందిపాటి శ్రీనివాసరెడ్డి, గుర్రం శ్రీను, తురకా వీరస్వామి, కామిశెట్టి రమేష్, మునగా వెంకట్, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గజ మాలతో యరపతినేనిని సత్కరిస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు

కూటమిని గెలిస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి

● పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్

● పెరికపాలెం గ్రామంలో 80 కుటుంబాలు టీడీపీలో చేరిక



భాష్యం ప్రవీణ్ సమక్షంలో టీడీపీలో చేరిన పెరికపాడు గ్రామస్థులు

క్రోసూరు, ఏప్రిల్ 29 : రాష్ట్రంలో టీడీపీ గెలిచి చంద్రబాబు ముఖ్యమంత్రి ఐతేనే అభివృద్ధి సాధ్య మవుతుందని, రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందని పెదకూరపాడు నియోజక వర్గ టీడీపీ కూటమి అభ్యర్థి బాష్యం ప్రవీణ్ అన్నారు. క్రోసూరు మండలం పెరికపాడు గ్రామానికి చెందిన 80 కుటుంబాలు భాష్యం ప్రవీణ్ సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రజల స్థితిగతులు ఈ ఐదేళ్లలో దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. ధనార్జనే ధ్యేయంగా ఇసుకను, మద్యాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు వందల కోట్ల రూపాయలు దండుకున్నారన్నారు. ఇసుక లేక, పనులు లేక వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు, ఇతర వృత్తులవారు రోడ్డున పడ్డారన్నారు. కనీస మౌలిక వసతులు లేక గ్రామాల్లో ఎటు చూసినా అభివృద్ధి శూన్యంగా ఉందన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. సుమారు 300 మంది వీసీపీని వీడి టీడీపీలో చేరగా వారందరికీ భాష్యం ప్రవీణ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

దళిత ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి ..

అచ్చంపేట: దళిత ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అని పెదకూరపాడు నియోజక వర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బాష్యం ప్రవీణ్ అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని తాళ్ళచెరువు గ్రామంలో బాష్యం ప్రవీణ్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ళచెరువు ఎస్సీ కాలనీలో జరిగిన ర్యాలీలో భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ అమరావతి రాజధానిని మూడు ముక్కలు చేసి ఆటలాడాడని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి దళితులకు అన్యాయం చేశాడని, సబ్ ప్లాన్ నిధులను పక్కదోవ పట్టించాడని విమర్శించారు. డాక్టర్ సుధాకర్ ఆత్మహత్య, కారు డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఘనులు వైసీపీ నాయకులేనన్నారు. రాష్ట్రంలో 1300 సంఘటనలు జరిగాయని, ఇవన్నీ దళితులకు జరిగిన అన్యాయం అన్నారు. ఒక్క ఛాన్స్ అటూ రాష్ట్రాన్ని అల్లంకల్లోలం చేశాడని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీ అన్నారు. పెదకూరపాడు నియోజక వర్గంలో పరిశ్రమలను అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో కూటమిని గెలిపించాలన్నారు

పలువురు టీడీపీలో చేరిక ... సోమవారం రాత్రి తాళ్ళచెరువులో జరిగిన కార్యక్రమంలో గాదె ఇన్నారెడ్డి ఆధ్వర్యంలో పలు చేరికలు జరిగాయి. అల్లం అఖిల్‌రెడ్డి, తుమ్మా జయపాల్ రెడ్డి, తిరుమలరెడ్డి అశోక్‌రెడ్డి, బీఎస్పీ నేత దుగ్గి శ్రీనివాసరావులు టీడీపీలో చేరారు.



తాళ్ళచెరువు ర్యాలీలో మాట్లాడుతున్న భాష్యం ప్రవీణ్



జానపాడులో పార్టీ ముఖ్యనేతలతో మాట్లాడుతున్న జంగా కృష్ణమూర్తి.

ఆస్తులు మీవి.. హక్కులు వైసీపీవా !

● మరోసారి నమ్మి ఓటేస్తే మొత్తం ఆస్తులు గల్లంతే ..

● నరసరావుపేట పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ జంగా

పిడుగురాళ్ల, ఏప్రిల్29: తాతముత్తాతల నుంచి కష్టపడి సంపాదించుకున్న ఎవరి ఆస్తులకైనా వారి వారసులే హక్కుదారులుగా ఉంటారు. కానీ వైసీపీ పాలనలో ప్రజల ఆస్తులకు ప్రభుత్వం హక్కుదారుగా ఉండటం ఏంటని నరసరావుపేట పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ జంగా కృష్ణమూర్తి ప్రశ్నించారు. సోమవారం పిడుగురాళ్ల మండలంలోని వివిధ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జానపాడులో పార్టీ నేతలతో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కాలం నాటి దుర్మార్గపు జీవోలను జగన్ తెరపైకి తెస్తూ మన ఆస్తులను సైతం ప్రభుత్వానికి హక్కు వుండేలా చేస్తున్నాడని మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక సూపర్‌సిక్స్ పథకాలతో అన్నివర్గాల వారికి మంచి జరుగుతుందన్నారు. పల్నాడులో బీసీ నేతలు అనేక మంది వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురయ్యారని, ఎమ్మెల్యే కాసు హత్యా రాజకీయ నైజాన్ని ఖండించాలని కోరారు. సైకిల్‌గుర్తుపై ఓటువేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో డాక్టర్ నాగమల్లికార్జునరావు, ధనుంజయరెడ్డి, చెన్నయ్య వెంకటేశ్వర్లు, సాంబశివరావు, రాంబాబు, వెంకటేశ్వరరెడ్డి, హనుమంతరావు, సాంబశివరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలపై జగన్‌ది కపట ప్రేమ

● శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్

క్రోసూరు, ఏప్రిల్ 29 : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పై సీఎం జగన్ చూపేది కపట ప్రేమ మాత్రమేనని శాసన మండలి మాజీ చైర్మన్ షేక్ షరీఫ్ అన్నారు. ఆదివారం రాత్రి క్రోసూరులో జరిగిన మైనార్టీల ఆత్మీయ సదస్సులో భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్యతో కలసి అయన ఆయన పాల్గొన్నారు. ఈ సదస్సుకు క్రోసూరుకు, అచ్చంపేట, బెల్లంకొండ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో మైనార్టీలు హాజరయ్యారు. షరీఫ్ మాట్లాడుతూ.. టీడీపీ ఆవిర్భావం తర్వాతే మైనార్టీలకు ఆదరణ పెరిగిందన్నారు. ఎన్‌టీ రామారావు ముస్లిం అధిక ప్రాధాన్యం ఇచ్చేవారన్నారు. చంద్రబాబు హాయంలోనే రాష్ట్రంలో మైనార్టీలకు న్యాయం జరిగిందన్నారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. గత ఎన్నికల్లో మైనార్టీలందరూ జగన్‌మోహన్‌రెడ్డిని గుడ్డిగా నమ్మారని, అయన వారిని తీవ్రంగా మోసం చేశాడని షరీఫ్ అన్నారు.



టీడీపీలో చేరిన వారితో షరీఫ్, భాష్యం లావణ్య

కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకులు గుడిపాడు బాషా, కూరపాటి సైదా, షేక్ సలాం, మస్తాన్ షరీఫ్, మొగల్ జాన్, షేక్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

40 కుటుంబాలు టీడీపీలో చేరిక.. దొడ్లేరుకు చెందిన 40 మైనార్టీ కుటుంబాలవారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి శాసన మండలి మాజీ చైర్మన్ షేక్ షరీఫ్, భాష్యం లావణ్యలు పసుపు కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

సత్తెనపల్లి, ఏప్రిల్ 29 : రాజుపాలెం మండలం మొక్కపాడుకు చెందిన పశ్వావుల విజయ నరసింహారావు హత్య కసులో ఐదుగురు నిందితులను సోమవారం రాత్రి అరెస్టు చేసినట్టు సత్తెనపల్లి డీఎస్పీ గురునాథబాబు విలేకరులకు తెలిపారు. విజయ నరసింహారావు ఈనెల 27వ తేదీన మిస్సింగ్ అయినట్లుగా అతని తమ్ముడు విజయ కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, విచారణలో అక్రమ సంబంధం నేపథ్యంలో విజయ నరసింహారావు భార్య పశ్వావుల త్రివేణి, మరో నలుగురు హత్య చేసినట్టు గుర్తించామన్నారు. ఈ కేసులో నిందితులైన భార్య పశ్వావుల త్రివేణి, క్రోసూరు మండలం నాగారంకు చెందిన మాదాసు వెంకటరావు, రాజుపాలెం మండలం దేవరంపాడుకు చెందిన పులిబండ్ల ఆదిలక్ష్మి, ముప్పాళ్ళ మండలం తొండపికి చెందిన దుగ్గినేని వెంకటరావు, క్రోసూరు మండలం ఉయ్యందనకు చెందిన ఏపూరి రామకృష్ణలను అరెస్టు చేసినట్టు ఆయన తెలిపారు. నిందితులను న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా రిమాండ్ విధించినట్టు ఆయన తెలిపారు.

విధి నిర్వహణలో ఇన్‌చార్జి ఎంఈవో మృతి

అచ్చంపేట, ఏప్రిల్ 29: మండల కేంద్రమైన అచ్చంపేట ఎంఈవో - 1 మేడా శ్రీనివాసరావు సోమవారం స్థానిక విద్యా వనరుల కేంద్రంలో విధులు నిర్వహిస్తూ గుండెపోటుకు గురై మృతి చెందాడు. అమరావతి మండలంలో ఎంఈవోగా పనిచేస్తూ అచ్చంపేట ఎంఈవో -1కి ఆయన ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ గుండె పోటుతో కూర్చున్న కుర్చీలోనే కుప్ప కూలి మృతి చెందాడు. స్వగ్రామ మైన పేరేచర్లకు శ్రీనివాసరావు మృతదేహాన్ని తరలించారు. ఫిరంగిపురం మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఆయన భార్య రమాదేవి ఉపాధ్యాయినిగా పనిచేస్తుంది. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. శ్రీనివాసరావు మృతిచెందటంపై ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.



వావిలాల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

వావిలాలకు ఘన నివాళులు

సత్తెనపల్లి, ఏప్రిల్ 29 : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే వావిలాల గోపాల కృష్ణయ్య వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం వావిలాల ఘాట్‌లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు వావిలాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నూర్‌బాషా జాన్‌బాబు, ఆతుకూరి నాగేశ్వరరావు, కరిముల్లా, రాంబో బుడే, అంకాళ్ళ ప్రభుదాసు, గుంటూరు ఆశీర్వాదం, తవిటి భవన్నారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, ఆళ్ళ సాంబయ్య, ఆళ్ళ అమరేశ్వరరావు, మొక్కపాటి రామచంద్రరావు, జాకీర్, దూపగుంట్ల జానకి రామారావు, వావిలాల కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

కూటమి అధికారంలోకి రావాలి

● గురజాల ఎన్డీఏ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు

● అధికారంలోకి రాగానే బొర్రా వెంకట అప్పారావుకు సముచిత స్థానం

సత్తెనపల్లి, ఏప్రిల్ 29: కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తేనే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం మేరకు పాలన సాగుతుందని గురజాల ఎన్డీఏ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బొర్రా వెంకట అప్పారావు నామినేషన్‌ను సోమవారం సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణతో కలసి ఆయన విరమింప చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యరపతినేని మాట్లాడుతూ- ఐదు సంవత్సరాల అరాచక పాలన, దుర్మార్గపు ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వతంత్ర్య అభ్యర్థి బొర్రా వెంకట అప్పారావు నామినేషన్‌ను ఉపసంహరించు కోవటంపై ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడుతో మాట్లాడి బొర్రా వెంకట అప్పారావుకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ విజయానికి జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఐక్యంగా పనిచేయాలన్నారు. కన్నా మాట్లాడుతూ బొర్రా వెంకట అప్పారావు నిర్ణయం ఎంతో గొప్పదని, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఆయనకు సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. బొర్రా వెంకట అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సైకో సీఎంను ఇంటికి పంపించాలంటే అందరూ ఐక్యంగా, కష్టపడి పని చేయాలని చంద్రబాబునాయుడు, యరపతినేని శ్రీనివాసరావులు చేసిన సూచనను తాను స్వీకరించానన్నారు. వారి కోరిక మేరకు తన నామినేషన్‌ను ఉప సంహరించుకున్నానన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ విజయానికి కృషి చేస్తానన్నారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర నాయకులు ఎలినేడి రామస్వామి, మన్నెం శివనాగమల్లేశ్వరరావు, ఆళ్ళ అమరేశ్వరరావు, మొక్కపాటి రామచంద్రరావు, గోగినేని కోటేశ్వరరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, కొమ్మిశెట్టి సాంబశివరావు, భవన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వారితో యరపతినేని శ్రీనివాసరావు

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 29: గురజాల నియోజకవర్గంలో టీడీపీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. దాచేపల్లి మండలం కేశానుపల్లి ఎస్సీ సామాజికవర్గానికి చెందిన 10 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అలాగే దాచేపల్లి మండలం తంగెడ ఎస్సీ సామాజికవర్గానికి చెందిన 50 కుటుంబాల వారు, గురజాల పట్టణంలోని 12వ వార్డుకు చెందిన వడ్డెర సామాజికవర్గానికి చెందిన మరికొన్ని కుటుంబాల నేతలు వైసీపీని వీడి టీడీపీలో చేరగా వారందరికీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. టీడీపీ గెలుపునకు అందరూ కృషి చేయాలని, అధికారంలోకి వచ్చాక కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపును తీసుకొచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని యరపతినేని భరోసా ఇచ్చారు.

పిడుగురాళ్లలో యరపతినేని సతీమణి, కుమారుడు ప్రచారం

ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్నివర్గాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు మరోసారి పడకుండా ఉండాలంటే చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచేలా సైకిల్‌గుర్తుపై ఓటువేసి గెలిపించాలని గురజాల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సతీమణి నాగమణి తెలిపారు. సోమవారం పట్టణంలోని 27, 28 వార్డులలో ఇంటింటికి తిరిగి నాగమణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

సోమవారం రాత్రి పట్టణంలోని 12వ వార్డులో యరపతినేని తనయుడు నిఖిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలతో పాటు యరపతినేని ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

వైసీపికి మరోచాన్స్ ఇస్తే నిలువుదోపిడి..

సత్తెనపల్లి ఏప్రిల్ 29: వైసీపికి మరోచాన్స్ ఇస్తే రాష్ట్రం నిలువుదోపిడికి గురౌతుందని టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాశ్‌నారాయణ అన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజావేదికలో సోమవారం ముప్పాళ్ళ రాజుపాలెం మండలాల తెలుగు మహిళల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతు వైసీపీ పాలనలో రాష్ట్రంలో దోపిడీ విధ్వంసం తప్ప అభవృదిర్ధ జరగలేదన్నారు. తెలుగుమహిళ రాష్ట్ర నాయకులు భీమినేని వందనాదేవి, మన్నవ శారదాదేవి,తిరుమలశెట్టి మల్లేశ్వరి, గొర్రెపాటి సుశీలలు సూపర్‌సిక్స్ పదకాలను గురించి వివరించారు. మహిళా సంక్షేమం ఎన్డీయే కూటమితోనే సాధ్యం అన్నారు. మహిళలంతా సూపర్‌సిక్స్ పదకాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికలలో సైకిల్‌గుర్తుపై ఓటువేసి కన్నా లక్ష్మీనారాయణను, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు లను గెలిపించాలన్నారు. సమావేశంలో నెల్లూరు అహల్యారాణి, సంగెపు శీతమ్మ, అండాళ్ళు, జీ.రాజేశ్వరి, బండారు సంధ్య, ముప్పాళ్ళ, రాజుపాలెం మండలాల తెలుగు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయుల జన్మదినం

● వివిధ ప్రాంతాల్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు

పెదకూరపాడు, ఏప్రిల్ 29: పెదకూరపాడులో బుద్ది యువసేన ఆధ్వర్యంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు, కూటమి అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ వరప్రసాదు కట్‌చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు, మాజీ ఎంపీపీ బీ రామగోపాలరావు, మండల టీడీపీ నేతలు బోడపాటి సుదర్శన్ తదితరుల పాల్గొన్నారు.

ముప్పాళ్ళ : మండలంలోని చాగంటివారి పాలెంలో టీడీపి నాయకుడు మదిర రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో రుద్రబాటి రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల: స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జూలకంటి గౌతమ్‌రెడ్డిల జన్మదిన సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు తనయుడు మహేష్ కేక్ కట్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి బాగా తీసుకెళ్దామన్నారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు రాజారెడ్డి,శౌర్రెడ్డి, బోడపాటి రామకృష్ణ, జ్ఞానయ్య, సిద్దయ్య, అప్పయ్య, శ్రీను పాల్గొన్నారు.

పల్నాడు.. సవాలే!



కేంద్ర బలగాల కవాతు

● ఫ్యాక్షన్ గ్రామాల్లో భీతిల్లుతున్న ఓటర్లు
● ఎన్నికల వేళ అరాచకాలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎన్నికలు అంటేనే పల్నాడు భీతిల్లి పోతోంది. ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతుందోనన్న ఆందోళనతో సామాన్య ప్రజలు వణికి పోతుంటారు. 12వ శతాబ్దిలో జరిగిన పల్నాటి యుద్ధం తెలిసిన ఘట్టమే. కాలక్రమేణ సమాజంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నప్పటికీ ఎన్నికల సమయాల్లో అలనాటి పలనాటి పౌరుషాలు ఇక్కడ స్పష్టంగా కనిపిస్తాయి.

మాచర్ల, గురజాల, నరసరావుపేట నియోజకవర్గాల్లో ఫ్యాక్షన్ గ్రామాలు అధికంగా ఉన్నాయి. ఇక్కడ అనేక రాజకీయ హత్యలు జరిగాయి. మాచర్ల నియోజకవర్గంలో వెల్దుర్తి, కండ్లకుంట, రెంటచింతల, మంచికల్లు, మిట్టమీదపల్లె, జమ్మలమడక, కొత్తపల్లి, అడిగొప్పల.. గురజాల నియోజకవర్గంలోని పిన్నెల్లి, కరాలపాడు, దైదా, తేలకుట్ల, గుత్తికొండ, జానపాడు.. నరసరావుపేట నియోజకవర్గంలోని రొంపిచర్ల, విప్పర్ల, వడ్లమూరివారిపాలెం, పమిడిపాడు, కేతముక్కల అగ్రహారం, ఉప్పలపాడు.. సత్తెనపల్లి నియోజకవర్గంలోని దేచవరం, రూపెనగుంట్ల తదతర గ్రామాల్లో ఎన్నికల సందర్భంగా గతంలో అనేక ఘర్షణలు జరిగాయి. 1991 లోక్‌సభ ఎన్నికల్లో నరసరావుపేట నియోజకవర్గం బాంబు దాడులతో అట్టుడికిపోయింది. ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన పోలీసు కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. ఈ సందర్భంగా దేశంలోనే అత్యధికంగా దాదాపు 68 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ జరిగింది. 2004 ఎన్నికల్లో నరసరావుపేట, గురజాల నియోజకవర్గాల్లో పలుచోట్ల బాంబు దాడులు జరిగాయి. 11 కేంద్రాల్లో రీపోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో పిన్నెల్లిలో ఒక వ్యక్తి హత్యకు గురయ్యాడు. 2009 ఎన్నికల నుంచి బాంబుల సంస్కృతి కొంత తగ్గింది. అప్పటి నుంచి ఎన్నికల్లో బాంబు దాడులకు తావులేకుండా పోలీసులు ఎన్నికలు నిర్వ హించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మాచర్ల నియోజకవర్గంలో అరాచకాలు జరిగాయి. వైసీపీ మూకలు ప్రశాంత ఎన్నికలకు విఘాతం కలిగించిన విషయం తెలిసిందే. ప్రస్తుత ఎన్నికల ఎలా జరుగుతాయోనని ప్రజలు భీతిల్లి పోతున్నారు. మావోయిస్టుల ప్రభావం కూడా పల్నాడులో అధికంగానే ఉండేది. గతంతో జరిగిన ఎన్నికల్లో మావోయిస్టులు పలు విధ్వంసాలకు పాల్పడ్డారు. అయితే ఈసారి ఎన్నికల్లో మావోయిస్టుల ప్రభావం లేదనే చెప్పాలి. 2009 నుంచి జరిగిన ఎన్నికల్లో మావోయిస్టులు వలన జరిగిన ఘటనలు లేవు.

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన అనంతం కూడా మాచర్ల, గురజాల, సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల్లో అరాచకాలు చోటు చేసుకున్నాయి. దాదాపు 25 చోట్ల, దాడులు, టీడీపీ కార్యాలయాల దహనం, దాడులకు యత్నం వంటి ఘటనలు జరిగాయి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రశాంత ఎన్నికలు నిర్వహిస్తామని, రీపోలింగ్‌కు తావులేకుండా చేస్తామని, ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు వేసుకొనే ప్రశాంత వాతావరణ కల్పిస్తామని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఇప్పటికే ప్రకటించారు. పోలింగ్ రోజున ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ బిందు మాధవ్ హెచ్చరించారు. గత ఎన్నికల్లో జరిగిన ఘర్షణలను దృష్టిలో ఉంచుకొని అయా గ్రామాల్లో ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటుకు పోలీసు శాఖ చర్యలు చేపట్టింది. డీఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ బిందు మాధవ్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాటుపై ప్రణాళికను రూపొందించారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో శాంతి సమావేశాలలు నిర్వహిస్తున్నారు. కేంద్ర సాయుధ బలగాలతో సమస్యాత్మక గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా దాదాపు పదివేల మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో ప్రశాతం పోలింగ్ పోలీసులకు సవాల్‌గా మారింది. ప్రశాంత ఎన్నికల కోసం జిల్లా ఎస్పీ చేపడుతున్న చర్యలు ఏ మేరకు ఫలితాలను ఇస్తాయో చూడాలి.



జిల్లాకు వచ్చిన కేంద్ర బలగాలు

నేడు తెనాలికి చంద్రబాబు

● ప్రజాగళం రోడ్ షో, బహిరంగ సభ
● ఏర్పాట్లు పరిశీలించిన ఆలపాటి, మనోహర్
● చంద్రబాబు పర్యటనతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లన్న నేతలు



వైసీపీ కౌన్సిలర్ మానసరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ ఆదిలక్ష్మిలకు కండువాలు కప్పి స్వాగతిస్తున్న మనోహర్, ఆలపాటి తదితరులు



మార్కెట్ సెంటర్ దగ్గర చంద్రబాబు సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆలపాటి, మనోహర్

తెనాలి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు మంగళవారం తెనాలిలో పర్యటించనున్నారు. కూటమి అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం సాయంత్రం చంద్రబాబు ప్రత్యేక హెలికాప్టర్‌లో తెనాలి సుల్తానాబాద్‌లో దిగతారు. అక్కడి నుంచి పట్టణంలోని సుల్తానాబాద్, చెంచుపేట, మారీస్‌పేట మీదగా మార్కెట్ సెంటర్ వరకు రోడ్‌షోగా వస్తారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు మార్కెట్ సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, కూటవిం అభ్యర్థి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. హెలిప్యాడ్ ప్రదేశాన్ని, సభ జరిగే మార్కెట్ సెంటర్‌ను ఇరువురు నేతలు టీడీపీ, జనసేన శ్రేణులతో కలసి సోమవారం పరిశీలించి ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన సత్తా చాటి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ల పరిగెత్తించాలన్నారు.

నేడు చంద్రబాబు సమక్షంలో చేరికలు

తెనాలిలో అధికార వైసీపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. సొంత సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులే పార్టీని వీడి జనసేన కండువా కప్పుకుంటున్నారు. మరిన్ని వలసలు త్వరలో జరగనున్నాయి. తెనాలిలో సిటింగ్ ఎమ్మెల్యేనే బరిలో ఉన్నారు. అయితే పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ కూటమి క్రమంగా బలపడుతూ వస్తోంది. గతంలో చిన్నపాటి నాయకులు వైసీపీని వీడి జనసేన, టీడీపీలో చేరితే, సోమవారం వైసీపీ కౌన్సిలర్ మానసారెడ్డి, ఆమె భర్త సతీష్‌రెడ్డి దంపతులు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ వి.ఆదిలక్ష్మి జనసేనలో చేరారు. నాదెండ్ల మనోహర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ల సమక్షంలో వీరు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. అయితే మంగళవారం తెనాలిలో చంద్రబాబు ప్రజాగళం పర్యటన ఉంది. ఈ క్రమంలో ఆయన సమక్షంలో కూడా మరికొందరు వైసీపీ కీలక నేతలు చేరనున్నట్లు సమాచారం. పోలింగ్ నాటికి వైసీపీ ఖాళీ అవుతుందని, ఎన్నికల తర్వాత పార్టీనే కనిపించదని ఆలపాటి తెలిపారు. చేరే వారి త్యాగాలకు తగిన గుర్తింపు ఉంటుందని మనోహర్ స్పష్టం చేశారు.

స్థానం మారినా.. ఎంపీలుగా గెలుపు



డాక్టర్ కొత్తా రఘురామయ్య



మేడూరి నాగేశ్వరరావు



ఆచార్య ఎన్జీ రంగా



నేదురుమల్లి జనార్ధనరెడ్డి



మేకపాటి రాజమోహన్‌రెడ్డి



రాయపాటి సాంబశివరావు



పనబాక లక్ష్మి



డాక్టర్ దగ్గుబాటి పురందరేశ్వరి



డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

గుంటూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రజల మన్ననలతో ఒకసారి ఎంపీగా గెలిచిన వారు ఆ తర్వాత జరిగే ఎన్నికల్లో అదే స్థానం నుంచి పోటీ చేస్తారన్న నమ్మకం ఉండటం లేదు. సామాజిక సమీకరణాలు, పార్టీల నిర్ణయంతో ఇష్టం లేకున్నా కొన్ని సందర్భాల్లో వేరే నియోజకవర్గాలకు వెళ్లి పోటీ చేయాల్సి వస్తున్నది. కొందరు మాత్రం నియోజకవర్గం మారితే మంచిదన్న అభిప్రాయంతో మారిపోతున్నారు. జిల్లాలోని పలువురు నేతలు రెండుకంటే ఎక్కువ లోక్‌సభ నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహించారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి..

- డాక్టర్ కొత్తా రఘురామయ్య: పార్లమెంట్‌లో సుమారు 38 సంవత్సరాలు లోక్‌సభ సభ్యుడిగా, సుదీర్ఘ కాలం కేంద్ర మంత్రిగా పనిచేసిన కొత్తా రఘురామయ్య జిల్లాలోని రెండు లోక్‌సభ నియోజకవర్గాల నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఆయన 1952లో తెనాలి నుంచి, 1957 నుంచి 1980 వరకు వరుసగా ఐదుసార్లు గుంటూరు నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1977లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోయిన తరువాత రఘురామయ్య జనతా పార్టీలో చేరారు. తరువాత ఆయన అనారోగ్యంతో మృతి చెందారు.
- డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు : బాపట్ల వ్యవసాయ కళాశాలలో ప్రిన్సిపల్ సైంటిస్ట్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు టీడీపీ అభ్యర్థిగా జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల నుంచి పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహించారు. ఆయన 1996 - 98లో కేంద్రంలో దేవేగౌడ, ఐకే గుజ్రాల్ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. ఉమ్మారెడ్డి తెనాలి నుంచి 1991, 1999లో, బాపట్ల నుంచి 1996లో లోక్‌సభకు ఎన్నికయ్యారు.
- ఆచార్య ఎన్‌జి రంగా: ఆచార్య ఎన్‌జి రంగా జిల్లాలోని తెనాలి, గుంటూరుతో పాటు చిత్తూరు, శ్రీకాకుళం, ఇతర జిల్లాల నుంచి లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించారు. సుదీర్ఘ కాలం పార్లమెంటేరియన్‌గా పనిచేసిన రంగ గిన్నిస్ బుక్‌లోకి ఎక్కారు. ఆయన 1957లో తెనాలి నుంచి, 1979, 1984, 1989లో గుంటూరు నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. శ్రీకాకుళం, చిత్తూరు లోక్‌సభల నుంచి కూడా ప్రాతినిధ్యం వహించారు.
- రాయపాటి సాంబశివరావు: రాయపాటి సాంబశివరావు జిల్లాలోని గుంటూరు, నరసరావుపేట నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. రాజ్యసభ సభ్యునిగా తొలిసారి చట్ట సభలకు ఎన్నికయ్యారు. రాయపాటి 1996, 1998, 2004, 2009లో గుంటూరు నుంచి, 2014లో నరసరావుపేట నుంచి ఎంపీగా గెలుపొందారు. గుంటూరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా నరసరావుపేట నుంచి టీడీపీ అభ్యర్థిగా లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించారు. ఈ ఎన్నికల్లో ఆయన పోటీ చేయడం లేదు.
- నేదురుమల్లి జనార్థనరెడ్డి : జిల్లాలోని బాపట్ల, నరసరావుపేట నుంచి మాజీ సీఎం దివంగత నేదురుమల్లి జనార్థనరెడ్డి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన బాపట్లలో 1998లో, నరసరావుపేటలో 1999లో ఎన్నికయ్యారు. విశాఖపట్టణం నుంచి 2004లో లోక్‌సభలో కొనసాగారు. జనార్థనరెడ్డి రాజ్యసభ సభ్యునిగా, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా, రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు.
- పనబాక లక్ష్మి : బాపట్ల నుంచి ఎంపికైన కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి అంతకు ముందు నెల్లూరు నుంచి 1996, 1998, 2004లో లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనతో ఆమె బాపట్లలో పోటీ చేసి గెలుపొందారు. కేంద్రంలో మంత్రిగా పని చేశారు. గత ఎన్నికల్లో తిరుపతి నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు.
- డాక్టర్ దగ్గుబాటి పురందేశ్వరి: 2004లో బాపట్ల నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి ఆ తర్వాత విశాఖ నుంచి 2009లో గెలుపొందారు. 2004 - 2014లో మన్మోహన్ క్యాబినెట్‌లో ఆమె మంత్రిగా వివిధ శాఖలు నిర్వహించారు. విభజన తరువాత ఆమె బీజేపీలో చేరారు. 2014లో కడప జిల్లా రాజంపేటలో పోటీ చేసి ఓడిపోయారు. గత ఎన్నికల్లో విశాఖలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈసారి ఎన్‌డీఏ కూటమి అభ్యర్థిగా రాజమండ్రి నుంచి బరిలోకి దిగారు.
- మేకపాటి రాజమోహన్‌రెడ్డి: నరసరావుపేట నుంచి లోక్‌సభకు ఎన్నికైన మేకపాటి ఒంగోలు, నెల్లూరు నుంచి కూడా లోక్‌సభకు అడుగు పెట్టారు. ఆయన 1989లో ఒంగోలు నుంచి, 2004లో నరసరావుపేట నుంచి, నెల్లూరులో 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా, 2014లో వైసీపీ అభ్యర్థిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు.
- మేడూరి నాగేశ్వరరావు: గుంటూరు జిల్లాకు చెందిన దివంగత మేడూరి నాగేశ్వరరావు 1997, 1980లో తెనాలి నుంచి, 1971లో మచిలీపట్నం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

ఈ విధంగా జిల్లా నుంచి పలువురు నేతలు రెండు, అంతకంటే ఎక్కువ నియోజకవర్గాల్లో ప్రజల మన్ననలను పొంది లోక్‌సభకు ఎన్నికయ్యారు.

ఎన్నికల బరిలో.. 122 మంది

● నరసరావుపేట లోక్‌సభ స్థానంలో 15
● చిలకలూరిపేట అసెంబ్లీకి అత్యధికంగా 25 మంది
● పెదకూరపాడులో అతితక్కువగా 11 మందే పోటీ

నరసరావుపేట, ఏప్రిల్ 29: సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల తుది ఘట్టం సోమవారంతో ముగిసింది. జిల్లా పరిధిలోని నరసరావుపేట లోక్‌సభ, ఏడు అసెంబ్లీ స్థానాలకు సంబంధించి గడువులోపు మొత్తం 14 మంది అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. లోక్‌సభ స్థానం నుంచి 4, అసెంబ్లీలకు 10 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించారు. దీంతో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారులు సోమవారం సాయంత్రం విడుదల చేశారు. ఈ ప్రకారం జిల్లాలో అటు లోక్‌సభ, ఇటు అసెంబ్లీలకు కలిపి బరిలో 122 మంది అభ్యర్థులు నిలిచారు. చిలకలూరిపేట అసెంబ్లీ సెగ్మెంట్‌కు అత్యధికంగా 25 మంది అభ్యర్థులు పోటీలో నిలవగా పెదకూరపాడులో అత్యల్పంగా 11 మంది నిలిచారు. నరసరావుపేట లోక్‌సభ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జాతీయ పార్టీల నుంచి ఇద్దరు, రాష్ట్ర పార్టీల నుంచి ఇద్దరు, గుర్తింపు పొందిన పార్టీల నుంచి ఎనిమిది మంది, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో నిలిచారు. నరసరావుపేట లోక్‌సభ నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను ఆర్వో శివశంకర్ పరిశీలించారు. ఏడు అసెంబ్లీ స్థానాలకు జాతీయ పార్టీలకు చెందిన 14 మంది, రాష్ట్ర పార్టీల నుంచి 14 మంది, స్వతంత్ర అభ్యర్థులు 63 మంది పోటీలో ఉన్నారు. కాగా చిలకలూరిపేట మినహా అన్ని చోట్ల ఒక బ్యాలెట్ యూనిట్ సరిపోతుంది. చిలకలూరిపేట నియోజకవర్గంలో 25 మంది అభ్యర్థులు పోటీలో ఉండటంతో ఇక్కడ రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్ల అధికారులు చేస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కూడా కేటాయించారు. బ్యాలెట్‌లో అభ్యర్థుల పేర్లు క్రమసంఖ్యను కూడా వెల్లడించారు.

బరిలో నిలిచిన అభ్యర్థులు ఇలా..

నియోజకవర్గం	నామినేషన్లు	ఉపసంహరణ	పోటీలో
నరసరావుపేట(లోక్‌సభ)	19	4	15
పెదకూరపాడు(అసెంబ్లీ)	11	0	11
చిలకలూరిపేట	26	1	25
నరసరావుపేట	16	2	14
సత్తెనపల్లి	20	5	15
వినుకొండ	16	2	14
గురజాల	13	0	13
మాచర్ల	15	0	15
మొత్తం	136	14	122

● అభ్యర్థులు ముందస్తు అనుమతి తీసుకోవాలి
● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్

ప్రచారంలో సమయపాలన పాటించాలి

నరసరావుపేట ఏప్రిల్ 29: ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు సమయపాలన పాటించి ప్రచారం నిర్వహించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింట ప్రచారాలకు అభ్యర్థులు ముందస్తు సమాచారం ఇవ్వాలని, ప్రచార కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ఏ రెండు పార్టీల అభ్యర్థులు ఒకే సారి, ఒకే ప్రాంతంలో ప్రచారం నిర్వహించేలా ఉండకూడదన్నారు. ఎన్నికల నియమావళిని అభ్యర్థులు విధిగా పాటించాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్ఠ చర్యలు చేపట్టామన్నారు. అభ్యర్థులు పోలింగ్ ఏజెంట్లను నిర్ధారించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వివరాలను అభ్యర్థులు సంబంధిత రిటర్నింగ్ అధికారి నుంచి పొందాలన్నారు. ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ క్రిమినల్ కేసులు ఉన్న వారిని పోలింగ్ ఏజెంట్లుగా ఉంచరాదన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో అవసరమైన పోలిస్ సిబ్బందిని, పెట్రోలింగ్‌ను ఏర్పాటు చేశామన్నారు.

స్ట్రాంగ్ రూంలను పరిశీలన

ఓట్ల లెక్కింపు కోసం జేఎన్‌టీయూ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను సోమవారం ఎన్నికల పరిశీలకులు సుమీత్‌కుమార్, జార్జ్ జోసఫ్, గౌతామన్, భురే సర్వేశరనరేంద్ర, శ్రీహరి ప్రతాప్‌షాహీ, అజిత్ సింగ్ పరిశీలించారు. అనంతరం వారు సంబంధిత సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవీఎం నోడల్ అధికారి అజయ్‌కుమార్, రోడ్లు భవనాలు శాఖ అధికారి రాజానాయక్ పాల్గొన్నారు



సమావేశంలో కలెక్టర్ శివశంకర్, ఎస్పీ బిందు మాధవ్, ఎన్నికల పరిశీలకులు

ప్రసంగాల అనువాదకుడు రోశయ్య

● తెలుగు అనువాదంతో పెద్దల ప్రశంసలు.. ప్రజల అభినందనలు



1968లో వేమూరులో జరిగిన ఇందిరాగాంధీ ప్రసంగానికి తెలుగు అనువాదం చేస్తున్న రోశయ్య



1983లో బహిరంగ సభలో అనువాదానికి ముందుగా రాజీవ్‌గాంధీతో చర్చిస్తున్న రోశయ్య



మదర్‌థెరిసా ప్రసంగానికి తెలుగు అనువాదం చేసిన అనంతరం ఆమె అభినందనలు పొందుతున్న రోశయ్య

వేమూరు, ఏప్రిల్ 29: రాజకీయ రంగంలో చతురత కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందిన వేమూరు వాసి మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్య జాతీయ నాయకుల ప్రసంగాలకు అనువాదకుడిగా పేరుపొందారు. నాయకుల ప్రశంసలతో పాటు ప్రజల అభినందనలు కూడా పొందారు. స్వర్గీయ ప్రధాని ఇందిరా గాంధీ 1968లో వేమూరు గ్రామానికి విచ్చేసి ప్రసంగిస్తున్న సమయంలో హిందీలో ఆమె చేసిన ప్రసంగానికి రోశయ్య తెలుగులో అనువాదం చేశారు. అలాగే మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 1983నుండి 1985వరకు బహిరంగ సభలో ప్రసంగించిన హిందీ ప్రసంగానికి రోశయ్యే తెలుగు అనువాదం చేశారు. 1989, 1994 మధ్య కాలంలో నాటి కేంద్ర ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బహిరంగ సభల్లో ప్రసంగిస్తున్న తరుణంలో కూడా రోశయ్య తెలుగు అనువాదం చేశారు. అత్యవసరంగా సోనియా గాంధీ ప్రసంగాల్లో కూడా కొణిజేటి తనదైన శైలిలో తెలుగులో అనువాదం చేశారు. నిర్మల హృదయ మదర్‌థెరిసా హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రసంగానికి కూడా రోశయ్యే తెలుగు అనువాదం చేసి ప్రజల మన్ననలను హర్షధ్వానాలతో అందుకున్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

రాష్ట్రానికి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అవసరం

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 29: రాష్ట్రానికి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అవసరం అని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సోమవారం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో చంద్రబాబు నాయడు 16 లక్షల మందికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తే, వైసీపీ ప్రభుత్వం కేవలం 8లక్షల మందికే ఇచ్చిందనేది రికార్డులు చెబుతున్నాయన్నారు. అదేవిధంగా టీడీపీ హయాంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విదేశీ విద్య పథకం కింద 4వేల మంది విదేశాలకు వెళ్ళారన్నారు. చంద్రబాబునాయుడు బృందం బిజినెస్ సమిట్‌లకు వెళ్ళి పరిశ్రమలు ఏర్పాటు చేసి 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాలలో కేవలం 9150 ఉద్యోగాలు కల్పించటం దారుణం అన్నారు. పరిపాలన దక్షత కలిగిన వ్యక్తి చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడానికి అందరూ కృషిచేయాలన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్‌కుమార్, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్‌బాబు, వేలములపల్లి వెంకటనరసయ్య, తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 29: జిల్లా కేంద్రం నరసరావుపేట టీడీపీ పల్నాడు జిల్లా కార్యాయలంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు షేక్ రఫీ, రమేష్, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, భార్గవ్‌సాయి, నరసింహారావు, జీపీ కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన అన్నవరం కాలనీ వాసులతో అరవిందబాబు

రొంపిచర్ల మండలంలో పలువురు టీడీపీలో చేరిక

రొంపిచర్ల, ఏప్రిల్ 29: మండలంలోని అన్నవరం, పరగటిచర్ల గ్రామాలకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం రాత్రి పరగటిచర్లలో జరిగిన కార్యక్రమంలో కూటమి ఎంపీ, అసెంబ్లీ అభ్యర్థులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, అరవిందబాబుల సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా సోమవారం నరసరావుపేట పార్టీ కార్యాలయంలో అన్నవరం కాలనీ వాసులు పార్టీలో చేరారు. కార్యక్రమాల్లో పులుకూరి జగ్గయ్య పల్లెల నాగిరెడ్డి, గాడిపర్తి సురేష్, లింగా వెంకటేశ్వర్లు, తల్లపనేని భుజంగరావు, పచ్చవ కోటేశ్వరరావు, మొండితోక రామారావు తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 29: పట్టణంలోని శృంగేరి శంకరమఠం సమీపంలో సోమవారం ఉదయం 8గంటల సమయంలో రైలు ఢీకొని ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు నరసరావుపేట రైల్వే ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. మృతుడు తెలుపురంగు నిండు చేతుల చొక్కా, ఆకుపచ్చ పూల డిజైన్ లుంగీ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్టు ఆయన తెలిపారు. మృతుడి వివరాలు తెలిసినవారు నరసరావుపేట రైల్వే పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

పూర్వ విద్యార్థి కుటుంబానికి ఆర్థికసాయం

రొంపిచర్ల, ఏప్రిల్ 29: మండలంలోని రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి నాయుడు చంద్రశేఖర్ గత ఫిబ్రవరి నెలలో మృతిచెందాడు. కాగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి వరకు చదువుకున్నాడు. కుటుంబ సభ్యులు పేదరికంతో ఇబ్బందులు పడుతుండటంతో పూర్వ విద్యార్థులు స్పందించి రూ.23,200 అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబానికి సాయం చేసిన పూర్వ విద్యార్థులను గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిడెం హుస్సేన్, పంబా వెంకట్, జమ్మలమడుగు శివనాగేశ్వర రావు, షేక్ హుస్సేన్ సాహెబ్, గాలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని రాణించాలి

● పీఎంసీ చైర్మన్ పల్లపాటి శ్రీనివాసరావు

వేల్పూరు(శావల్యాపురం), ఏప్రిల్ 29: పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులంతా ఇంటర్‌లో ఆసక్తి కలిగిన కోర్సులను ఎంపిక చేసుకొని జీవితంలో ఎంచుకొన్న లక్ష్యాలను సాధించాలని పీఎంసీ చైర్మన్ పల్లపాటి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వేల్పూరు జడ్పీ పాఠశాలలో పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో కీలకపాత్ర పోషించిన పాఠశాల పీఎంసీ చైర్మన్ పల్లపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు దోనెబోయిన రామాంజనేయులు, కొత్తమాసు మణికంఠ, జ్యోతి శ్రీనివాసరావులను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆదివారం రాత్రి ఘనంగా సత్కరించారు. వివేకానంద పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు సంద్రపాటి చలపతిరావు మాట్లాడుతూ పాఠశాలస్థాయి నుంచి కళాశాలకు వెళ్లే విద్యార్థులు మంచి మార్గంలో నడవాలని, తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారించి జీవితంలో స్థిరపడేవరకు వారిని బాగా పోత్సహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి అశోక్‌చౌదరి, తల్లిదండ్రులు పొత్తూరి పూర్ణచంద్రరావు, బొల్లా రామకృష్ణ, పారా వెంకటేశ్వర్లు, యలవర్తి నాగేశ్వరరావు, మానం ఏడుకొండలు, మద్రి నాగేశ్వరరావు, దోమ శ్రీనివాసరావు, దూల రంగ పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

శావల్యాపురం, ఏప్రిల్ 29: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సమస్యాత్మకమైన గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేశామని, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి గ్రామాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఎస్ఐ చల్లా సురేష్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన కారుమంచిలో 7, మతుకుమల్లిలో 3, కొత్తలూరులో 2, పొట్లూరులో 3, వేల్పూరులో 7 చొప్పున సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలంతా ప్రశాంతంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని, లేనిపోని గొడవల్లో తలదూర్చి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మద్యం, నగదు రవాణాలకు పాల్పడితే వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. సాయంత్రం వేల్పూరు కాలనీవాసులతో మాట్లాడుతూ ప్రశాంతకరమైన పోలింగ్ జరిగేలా ప్రజలంతా పోలీసులకు సహకరించాలని కోరారు.

గురుకుల పాఠశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

వినుకొండ టౌన్, ఏప్రిల్ 29: పట్టణంలోని హనుమాన్‌నగర్ సమీపంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వై శివరామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 40ఖాళీలకు గాను 32 ఎస్టీ, 5బీసీ, 1ఓసీ. 6, 7వ తరగతిలో 6 ఖాళీలు, 8వ తరగతిలో 3, 9వ తరగతిలో 10 బ్యాక్‌లాగ్ ఖాళీలున్నాయని కేవలం ఎస్టీ బాలురు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మే 1వ తేదీ నుంచి పాఠశాల కార్యాలయంలో అప్లికేషన్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 9573623066 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

భక్తులకు అన్నదానం

వినుకొండటౌన్, ఏప్రిల్ 29: పట్టణంలోని నిమ్మలబావి బజారు నందు ఉన్న పట్టాభిరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా 12వ రోజు కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం 2వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి బాల, బేతంచర్ల పెద్దనరసింహారావు, సెక్రటరీ గంగనకుంట్ల వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ కొల్లి వెంకటేశ్వరరావు, కోశాధికారి నారాయణ, కమిటీ మెంబర్లు పూజారి శ్రీనివాసరావు, పోసా నరసింహరావు, బద్దిక వెంకటనరసింహరావు, పూజారి ఆంజనేయులు, కొమ్మా వీరాంజనేయులు, పూజారి వెంకటరావు, చిందుకూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటాం

● మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



పార్టీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, మక్కెన తదితరులు

వినుకొండ, ఏప్రిల్ 29: వైసీపీ ఐదేళ్ళ పాలనలో రాష్ట్రంలో 25లక్షల మందికి పైగా భవన నిర్మాణ కార్మికుల బతుకులను ఛిద్రం చేసిందని జీవీ ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణ రంగానికి పూర్వవైభవం తీసుకువస్తామని భవన నిర్మాణ కార్మికులందరిని ఆదుకుంటామని ఆయన స్పష్టం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరారు. కొణిదల శ్రీనివాసరావు, గంగినేని రాఘవ ఆధ్వర్యంలో మొత్తం 52 కుటుంబాలు సోమవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భం గా మాజీ ఎమ్మెల్యేలు మక్కెన, జీవీలు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ బోర్డు నిధులను సైతం దారి మళ్ళించి కార్మికుల ప్రయోజనాలను అటకెక్కించిందన్నారు. వైసీపీ ప్రభుత్వం కొత్త ఇసుక విధానంతో పాటు ఇనుము, ఇటుకల ధరల పెరుగుదల భవన నిర్మాణ కార్మికుల నడ్డి విరిచిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును సమర్థవంతగా పనిచేయనిచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే కార్మికుల సమస్యను పరిష్కరించి వారి కుటుంబాలను ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు.



ఎన్నికల ప్రచారానికి వచ్చిన జీవీ ఆంజనేయులు, మక్కెనలకు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

రావు, ఈశ్వర్, యల్లయ్యలను ఘనంగా సన్మానించారు.

వాటర్‌గ్రిడ్‌తో ప్రతి ఇంటికి కుళాయి

వినుకొండ, ఏప్రిల్ 29: గత ప్రభుత్వ హయాంలో మంజూరైన వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని జీవీ ఆంజనేయులు హామీ ఇచ్చారు. మండలంలోని విఠంరాజుపల్లి, నాగిరెడ్డిపల్లె, డ్రైవర్స్ కాలనీల్లో ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొణిజేటి నాగశ్రీను, యార్లగడ్డ లెనిల్, మక్కెన మల్లికార్జునరావులతోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పథకాలు: హరీష్

గంటవారిపాలెం (శావల్యాపురం), ఏప్రిల్ 29: పేదల అభ్యున్నతే లక్ష్యంగా చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలను రూపొందించారని కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు తనయుడు గోనుగుంట్ల హరీష్‌బాబు అన్నారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గంటవారిపాలెంలో సోమవారం ఇంటింటికీ తిరిగి సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పారా హైమావతి, టీడీపీ మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, టీడీపీ నాయకులు బొల్లా పేరయ్య, దొడ్డా ఏడుకొండలు, సాదినేని కృష్ణమూర్తి, రావి వెంకటేశ్వరరావు, మురళీ, కొనకంచి వెంకట్రావు, గడిపూడి విశ్వనాథం, యరమాసు కోటేశ్వరరావు, గోరింట్ల హనుమంతరావు, గద్దె వీరమస్తాన్‌రావు, బీజేపీ నాయకులు ఎండ్లూరి వీరయ్య, పి.పేరయ్య, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



గంటవారిపాలెంలో ప్రచారం చేస్తున్న హరీష్‌బాబు

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తాం: జీవీ

వినుకొండ టౌన్, ఏప్రిల్ 29: ఎన్ఎస్‌పీ కాలనీ ఆవరణలో కూరగాయల హోల్‌సెల్, రిటైల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి తీరుతామని మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి కూరగాయల మార్కెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ప్రతి షాపునకు తిరుగుతూ కూరగాయల మార్కెట్‌లో ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వర్తకులను అడిగి తెలుసుకున్నారు. సంవత్సరకాలంగా మార్కెట్ స్థలం మున్సిపల్ సిబ్బంది కనీసం శుభ్రం చేసిన దాఖలాలు లేవని, దీంతో మార్కెట్లో నిలబడలేని పరిస్థితి ఉందన్నారు. వర్షం వస్తే వ్యాపారాలు నిలిచిపోతున్నాయని, ఇప్పటికే పలుమార్లు నిర్మించుకున్న షెడ్లు గాలికి లేచిపోయాయన్నారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ మార్కెట్‌ను అతితక్కువ రేట్లకే షాపింగ్ కాంప్లెక్స్‌లో రూమ్‌లు దక్కేలా చొరవ తీసుకుంటామని వ్యాపారులకు హామీ ఇచ్చారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కూరగాయల వ్యాపారులకు కేవలం మూడు, నాలుగు లక్షలకే షాపులు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా ఎంపికైన కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు సుంకరి శ్రీనివాసరావుతోపాటు కార్యదర్శి ఉప్పు కృష్ణ, బద్దిపూడి బ్రహ్మం, వెంకటనారాయణ, టింగన్న, సుంకరి నాగేశ్వరరావు, ఈశ్వర్, యల్లయ్యలను ఘనంగా సన్మానించారు.

టీడీపీలోకి చేరికలు

బొల్లాపల్లి: మండలంలోని సీతారామ్‌పురం తండా, గండి గనుముల నుంచి వైసీపీని వీడి ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, మాజీ ఎమ్మె ల్యేలు జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు సమక్షంలో పలు వురు టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వా నించారు. సీతారామపురం తండా నుంచి 15 కుటుంబాలు, గండి గను ముల నుంచి ఏడు కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పెమ్మసాని నాగేశ్వరరావు, జరపాల గోవిందునాయక్, కోటానాయక్, హనుమానాయక్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● నూజెండ్ల: మండలంలోని వీ అప్పాపురం గ్రామం నుంచి 35 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కండువాలు కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మండల అధ్యక్షుడు మీసాల మురళీకృష్ణ యాదవ్, లగడపాటి వెంకటరావు, ముంద్రు సుబ్బారావు, బచ్చు అంజిరెడ్డి, నక్కా వీరారెడ్డి, నక్కా బుల్లీశ్వరరెడ్డి, గంగినేని రాఘవ, కొత్త పరబ్రహ్మరెడ్డి, నక్కా శ్రీనివాసరెడ్డి, తియ్యగూర గోవిందరెడ్డి, నాగా సుబ్బారెడ్డి, సర్పంచ్ కొత్త రోజారాణి దయాకర్ తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌లోని ఆంధ్రులంతా వస్తే వైసీపీ డిపాజిట్లు గల్లంతే

ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి



సమావేశంలో మాట్లాడుతున్న కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, సభకు హాజరైన చిలకలూరిపేట ప్రాంత వాసులు

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 29: హైదరాబాద్‌లోని ఆంధ్రులంతా ఎన్నికల సందర్భంగా స్వస్థలాలకు తరలి వస్తే వైసీపీకి డిపాజిట్టు కూడా గల్లంతవ్వటం ఖాయమని మాజీ మంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బంజార్ హిల్స్ రోడ్డు నెంబరు - 2లోని ఎన్‌టీఆర్ భవన్‌లో ఆదివారం రాత్రి జరిగిన చిలకలూరిపేట ప్రాంత వాసుల ఆత్మీయ సమావేశానికి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో పాటు లావు శ్రీ కృష్ణ దేవరాయల గెలుపులో హైదరాబాద్‌లోని పల్నాడు వాసులంతా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జగన్‌రెడ్డిలా ఇన్ని అరాచకాలు, దుర్మార్గాలు, తప్పుడు కేసులతో వ్యవస్థలను భ్రష్టు పట్టించిన ముఖ్యమంత్రి ఎవ్వరూ లేరన్నారు. వివేకాను చంపిన కేసు నిందితుడు అవినాష్‌రెడ్డిని మంచోడు మంచోడు అంటూ సర్టిఫికెట్లు ఇస్తూ ఏ తప్పు చేయని విపక్ష నేతలను మాత్రం జైల్లో పెట్టి వేధిస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. తన కుమారుడు శరత్‌పై ఇలానే అక్రమ కేసులు పెట్టి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు సోదరి రాణి రుద్రమదేవి మాట్లాడుతూ మంచి రాజధాని, మంచి అవకాశాలు తెచ్చుకోవాలనే సదుద్దేశంతోనే ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌లోని ఏపీ వారంతా పెద్ద ఎత్తున తరలి వచ్చారని, మే 13న ప్రతి ఒక్కరు తప్పకుండా స్వస్థలాలకు వచ్చి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగిరి జోత్స్న, ఎన్‌టీఆర్ మనువడు శ్రీనివాస్, దర్శకుడు భీమినేని శ్రీనివాసరావు, ప్రత్తిపాటి కుమార్తె స్వాతి తదితరులు పాల్గొన్నారు.



వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారితో కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు

పింఛన్ పంపిణీపై వైసీపీ కుట్రలు: ప్రత్తిపాటి

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 29 : అవ్వా, తాతల, వికలాంగుల పింఛన్ల పంపిణీపై అధికార వైసీపీ కుట్రలన్నీ తేటతెల్లమైపోయాయని మాజీ మంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో 15వ వార్డుకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కౌన్సిలర్ జాలాది సుబ్బారావు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ప్రత్తిపాటి వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ పింఛన్‌దారులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఈసీ చెప్పినా మొండిగా వ్యవహరిస్తున్న సీఎస్‌ను ఎందుకు బదిలీ చేయరని ఆయన ప్రశ్నించారు. సీఎం జగన్ సీఎస్ జవహర్‌రెడ్డి కావాలనే పింఛన్ దారులను ఏడిపిస్తున్నారని, వారి రాజకీయ స్వార్థం కోసం అభాగ్యుల ఉసురు తీస్తున్నారని, తాము మొదటి నుంచి చెబుతూనే ఉన్నామన్నారు. కావాల్సినంతమంది శాశ్విత ఉద్యోగులుండి ఎన్నికల సం ఘం ఆదేశాలు స్పష్టంగా ఉన్నప్పటికీ ఇంటింటికి పింఛన్‌ల పంపిణీ నిరాకరించిన ప్రభుత్వం ఉత్తర్వులే వారి మొండితనానికి నిదర్శనం అన్నారు.

ఎన్నికల్లో వైసీపీని సాగనంపాలి: వెంకటకుమారి

నాదెండ్ల, ఏప్రిల్ 29: విధ్వంసకర పాలన సాగించిన వైసీపీని వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపాలని ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి అన్నారు. మండలంలోని సంక్రాంతిపాడు గ్రామంలో కుమారుడు ప్రత్తిపాటి శరత్‌తో కలసి సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఎన్నికలు అభివృద్ధి, ప్రజల ఆత్మగౌరవం కోసం జరుగుతున్నాయన్నారు. మహిళలకు సూపర్- 6 పథకాలతో పాటు నాలుగువేలతో పింఛన్ ఇంటివద్దే అందిస్తామన్నారు. ప్రత్తిపాటి శరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి, మత్తు పదార్థాలు, బెట్టింగ్ లాంటి వాటితో యువత జీవితాన్ని, భవిష్యత్‌ను నాశనం చేసిన ఈ బ్లూ బ్యాచ్‌ని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో క్షమించకూడదన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న ప్రత్తిపాటి వెంకటకుమారి, శరత్

టీడీపీ సీనియర్ నేత సోమేపల్లి సుబ్బారావు మృతి

నూజెండ్ల, ఏప్రిల్ 29: నూజెండ్ల గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు, కాంట్రాక్టర్ సోమేపల్లి సుబ్బారావు(63) సోమవారం ఉదయం మృతి చెందారు. మృతదేహాన్ని తెలుగుదేశం నాయకులు లగడపాటి వెంకటరావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

పోలీసు స్టేషన్‌లో సిబ్బంది కొరత

రొంపిచర్ల, ఏప్రిల్ 29: నరసరావుపేట నియోజకవర్గంలో సమస్యాత్మక మండలంగా పేరొందిన రొంపిచర్ల పోలీసు స్టేషన్‌కు ఎన్నికల వేళ సిబ్బంది కొరత వేధిస్తోంది. ఎన్నికలకు ముందు సుమారు 32మంది ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. నోటిఫికేషన్ వెలువడిన తరువాత పలువురు సిబ్బంది బదిలీఅయ్యారు. ప్రస్తుతం స్టేషన్‌లో నాలుగు నుంచి ఐదుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి స్టేషన్‌కు సిబ్బందిని కేటాయించాల్సి ఉంది. స్టేషన్‌కు ఉన్న వాహనం సక్రమంగా లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు.

వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం

చిలకలూరిపేట, ఏప్రిల్ 29: పట్టణంలోని చీరాల రోడ్డులో వేసవి దృష్ట్యా రాష్ట్ర సమైక్య వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు శివయ్య ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మునిసిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు చలివేంద్రాన్ని ప్రారంభించారు.

టీడీపీ సీనియర్ నాయకుడు గన్నమనేని మృతి

ఈపూరు, ఏప్రిల్ 29: మండలంలోని పెదకొండాయిపాలెంకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, ఈపూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గన్నమనేని వెంకయ్య (75) గుండెపోటుతో సోమవారంసాయంత్రం మృతిచెందారు. వెంకయ్య అనారోగ్యంతో గుంటూరు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. వెంకయ్య మృతి టీడీపీకి తీరనిలోటు అని వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు సంతాపం తెలిపారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, ఐనాల కోటేశ్వరరావు, గోలిఅప్పారావు, నెల్లూరి శాంతారావు తదితరులు వెంకయ్య కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

ఓటుపై చైతన్య కార్యక్రమం

చిలకలూరిపేట, ఏప్రిల్ 29: స్థానిక సీఆర్ కాలనీలోని కాలనీ పార్కు వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓటు హక్కుకు సంబంధించి చైతన్య కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక కల్ప తరువు సంస్థ అధినేత లంకా ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ ఓటు వేయటం పౌరుని కనీస బాధ్యత అని, అదే ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి అన్నారు. కార్యక్రమంలో పలువురు వాకర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో ఒక నామినేషన్ ఉపసంహరణ

● ఎన్నికల రంగంలో మిగిలిన వారు 25మంది

చిలకలూరిపేట, ఏప్రిల్ 29: చిలకలూరిపేట అసెంబ్లీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి గుడిమెట్ల శాంతమ్మ సోమవారం తన నామినేషన్‌ను ఉప సంహరించుకున్నారు. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి 25మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. టీడీపీ తరుపున ప్రత్తిపాటి పుల్లారావు, వైసీపీ తరుపున కావటి శివనాగమనోహర నాయుడు ప్రధాన అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం రాధా కృష్ణ, బహుజన సమాజ్ పార్టీ తరుపున కొప్పుల బాబూరావు, నవతరం పార్టీకి చెందిన రావు సుబ్రహ్మణ్యం, పిరమిడ్ పార్టీకి చెందిన తస్నీరు రత్నకుమారి, ఇండియన్ లేబర్ పార్టీ (అంబేద్కర్, పూలే)కి చెందిన మూకిరి రామకోటేశ్వరరావు, రాష్ట్రీయ జనక్రాంతి పార్టీకి చెందిన షేక్ గౌస్‌బాషా, భారత చైతన్య యువజన పార్టీకి చెందిన దొప్పలపూడి వినయ్‌కుమార్‌లు రంగంలో ఉన్నారు. కాగా ఇండిపెండెంట్‌లుగా మరో 16మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాగా ఒక్కొక్క ఈవీఎం యూనిట్‌లో 15మంది అభ్యర్థుల పేర్లే ఉంటాయి. అంతకుమించి ఎక్కువమంది ఉంటే రెండో బ్యాలెట్ యూనిట్‌ను ఏర్పాటుచేయాలి.

ఇద్దరు దారి దోపిడీ దొంగల అరెస్టు

● రెండు ద్విచక్ర వాహనాలు... మూడు మొబైళ్లు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

చిలకలూరిపేట, ఏప్రిల్ 29: చిలకలూరిపేట రూరల్ పోలీసులు పలు చోట్ల దొంగతనాలు, దారి దోపిడీలకు పాల్పడిన ఇద్దరు దొంగలను సోమవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, మూడు మొబైల్ ఫోన్‌లు, రూ.3వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై చిలకలూరిపేట రూరల్, పర్చూరు, పెదనందిపాడు, సత్తెనపల్లి రూరల్ పోలీసు స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. అరెస్టయిన వారిని పట్టణంలోని కృష్ణారెడ్డి డొంకకు చెందిన దేవరకొండ హేమంత్ కుమార్ (23), నరసరావుపేట కోడెల శివప్రసాద రావు కాలనీకి చెందిన దేవర భవానీ ప్రసాదు (20) గుర్తించారు. ఈ నెల 26న చిలకలూరిపేట - పెదనందిపాడు మార్గంలో గొట్టిపాడు వద్ద కుప్పగంజి వాగు వంతెనపై మోటారు సైకిల్‌పై వెళ్తున్న మార్టూరుకు చెందిన బొప్పూడి సాంబశివ రావు అనే వ్యక్తిని ఆపి కత్తులతో బెదిరించి అతని వద్ద నుంచి సెల్‌ఫోన్, నగదు దోచుకున్నారు. చిలకలూరిపేట - పర్చూరు - చీరాల మధ్యన కూడా దారి దోపిడీలు జరుగుతున్నట్టుగా పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఈ దోపిడీలు, దొంగతనాలపై దృష్టి సారించి దొంగలను గుర్తించాలని డీఎస్పీ వర్మను ఆదేశించారు. అనంతరం చిలకలూరిపేట రూరల్ సీఐ శ్రీనివాస రెడ్డి, రూరల్ ఎస్ఐలు జీ రవి కృష్ణ, వీ బాలకృష్ణలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దర్యాప్తులో ఏఎస్ఐ రోసిబాబు, హెడ్ కానిస్టేబుల్ రవి, సీసీలు ఇర్మియా, శ్రీకాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు. ముద్దాయిలు చెడు వ్యసనాలకు అలవాటుపడి దారి దోపిడీలు, దొంగతనాలకు పాల్పడుతున్నట్టు గుర్తించి అరెస్టు చేశారు.

మూడు రోజుల పాటు అభ్యర్థుల లెక్కల పరిశీలన

చిలకలూరిపేట, ఏప్రిల్ 29 : చిలకలూరిపేట అసెంబ్లీ నియోజక వర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల రోజువారి లెక్కల వ్యయ పరిశీలనను మూడు రోజుల పాటు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంల వరకు తనిఖీ చేయటం జరుగుతుందని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బీ నారదముని సోమవారం తెలిపారు. అభ్యర్థులు తమ రోజువారీ ఖర్చులను నమోదు చేసే రిజస్టర్లు, బ్యాంక్ పాసు పుస్తకాలు, ఓచర్లు తనిఖీ నిమిత్తం సమర్పించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికల ప్రచార వాహనాలకు జారీచేసిన అనుమతులను రద్దు చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ నెల 30వ తేదీ, మే 4వ తేదీ, మే 8వ తేదీల్లో ఈ తనిఖీలు జరుపుతామని ఆయన పేర్కొన్నారు.

వలస కార్మికుడి ఆత్మహత్య

యడ్లపాడు, ఏప్రిల్ 29: మండలంలోని బోయపాలెంలోని విశ్వతేజ స్పిన్నింగ్ మిల్లులో కార్మికుడిగా పనిచేస్తున్న బుల్లు బెహర (27) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మిల్లు యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన బెహర అతని కుటుంబ సభ్యులు నూలుమిల్లులో కార్మికులుగా పనిచేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం స్వస్థంలోని ఓ అమ్మాయితో అతనికి వివాహం నిశ్చయమైంది. 15 రోజుల్లో వివాహం జరగాల్సి ఉంది. పెళ్ళి పనులపై బెహర కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం స్వగ్రామానికి వెళ్ళారు. సోమవారం కుటుంబ సభ్యులు బెహరాకు ఫోన్ చేయగా ఫోన్‌కు స్పందించక పోవటంతో మిల్లు యాజమాన్యానికి సమాచారం అందించారు. సిబ్బంది గదికి వెళ్ళికి చూడగా ఫ్యాన్‌కు టవల్‌తో ఉరి వేసుకొని కన్పించాడు. చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఈ విషయమై యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది.



శివాపురంలో పేదలకు కోసం ఏర్పాటు చేసిన ట్యాంకరు

శివాపురంలో పేదలకు నీటి సరఫరా

వినుకొండ టౌన్, ఏప్రిల్ 29: మండలంలోని శివాపురంలో తాగునీరు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కమతం రామాంజిరెడ్డి, బీరక్ల రామాంజనేయులు ప్రజల అవసరాలను గుర్తించి సొంత నిధులతో ట్యాంకర్ ఏర్పాటుచేసి, నీటి సరఫరా చేశారు. దీనిపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు నీటికోసం ఇబ్బందిపడుతుండటంతో ట్యాంకర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

నరసరావుపేట కల్చరల్, ఏప్రిల్ 29: మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 28వ తేదీన పల్నాడు జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ - 17, అండర్-23 స్త్రీ, పురుషుల జిల్లా స్థాయి రెజ్లింగ్ ఎంపికలు జరిగాయి. కాగా అండర్-17 బాలుర విభాగంలో టి.తరుణ్‌కుమార్, ఎం.శివాజి, ఎ.జయప్రకాష్, టి.మధు, ఎస్.వెంకటేశ్వర్లు, బి.విజయ్ బాబు, కె.కార్తికేయ, వి.పృథ్వి, జి.అనిల్ కుమార్, ఎం.శశి కుమార్, పి.చంటి, ఎస్.గోపీకృష్ణారెడ్డిలు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో ఈ.లాస్య, ఆర్.గాయత్రి బాయి, బి.మాధురి, ఆర్.అనూష, ఎన్.దీపికలు ఎంపికయ్యారు. అండర్-23 విభాగంలో పురుషులలో కె.లాలునాయక్, ఆర్.శ్రీహరి, వై.మణికృష్ణ, కె.కిరణ్‌కుమార్, ఎం.వంశీ, ఎం.తిరుపతిరావులు ఎంపికయ్యారు. స్త్రీల విభాగంలో జి.నితిషా ఎంపికైనట్లు అసోసియేషన్ కార్యదర్శి గుడిపూడి భూషణం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారు వచ్చే నెల 3,4,5 తేదీలలో చిత్తూరు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ ఎంపికలు జిల్లా రెజ్లింగ్ కోచ్ కె.మనోహర్ ఆధ్వర్యంలో జరిగాయని తెలిపారు. కాగా కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.మల్లికార్జునరావు, పీడీ, పీఈటీలు వి.పద్మావతి, ఐ.సునీల్‌లు పాల్గొన్నారు.

నేడు శ్రీశ్రీ, సాహితీ సమాలోచనం

నరసరావుపేట కల్చరల్, ఏప్రిల్ 29: మహాకవి శ్రీశ్రీ జయంతి సందర్భంగా నేడు లయన్స్ క్లబ్ ఆఫ్ నరసరావుపేట, రసన సంయుక్త నిర్వహణలో శ్రీశ్రీ సాహితీ సమాలోచనం కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు రామిరెడ్డిపేటలోని శ్రీవిజయంలో జరుగనున్నట్లు రసన సంస్థ వ్యవస్థాపకులు రత్నాకరం రాము సోమవారం తెలిపారు. శ్రీ.శ్రీ. పాటలు, పద్యాలు, గేయాలపై సాహితీ సమాలోచనం జరుగునని ఆయన చెప్పారు. సాహితీ ప్రియులు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.